వాయిస్ అఫ్ ప్రజలు
# వాయిస్ టుడే
TGTEL/25/A2649
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
గురువారం, డిసెంబరు 25, 2025
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## వుడా మాజీ చీఫ్ ప్రదీప్‌కుమార్ ఆస్తులను జప్తు చేసిన ఈడీ

ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో వుడా మాజీ అదనపు చీఫ్ అర్బన్ ప్లానర్ పసుపర్తి ప్రదీప్ కుమార్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) భారీ షాక్ ఇచ్చింది. ఆయన ఆస్తులను అటాచ్ చేసింది. హైదరాబాద్‌లో ఉన్న రూ.1.09 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రదీప్ కుమార్‌పై 2018లో ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. తాజాగా, ఆ కేసులో ప్రదీప్ కుమార్, ఆయన అర్ధాంగి పేరిట ఉన్న ఇళ్లు, స్థలాలు, బ్యాంకు ఖాతాలను ఈడీ అటాచ్ చేసింది.




# మళ్లీ.. అధికారం మాదే: సీఎం రేవంత్

### 119 ఉంటే 80..
### 153 ఉంటే 100 సీట్లకు పైగా గెలుస్తాం: సీఎం రేవంత్

- నేను రాజకీయాల్లో ఉన్నంత కాలం కేసీఆర్ కుటుంబాన్ని అధికారంలోకి రానివ్వ..
- కొడంగల్ గడ్డ మీద నుంచి ఇదే నా సవాల్.. ఇదే నా శపథం
- బీఆర్ఎస్, కల్వకుంట్ల చరిత్ర గతమే.. తెలంగాణ భవిష్యత్ కాంగ్రెస్సే..
- పెద్ద పంచాయతీలకు రూ.10 లక్షలు,చిన్న జీపీలకు రూ.5 లక్షలు ఇస్తాం
- అన్ని ప్రభుత్వ బడుల్లో ఉదయం టిఫిన్, మధ్యాహ్న భోజనం
- పంచాయతీ పాలకవర్గాల ఆత్మీయ సమ్మేళనంలో సీఎం వెల్లడి



మహబూబ్‌నగర్: 'వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మూడింట రెండొంతుల మెజార్టీతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం. 119 నియోజకవర్గాలు ఉంటే 80 సీట్లతో, డీలిమిటేషన్‌తో 153 ఉంటే 100 సీట్లకు పైగా గెలిచి అధికారంలోకి వస్తాం'అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 'నీ రాజకీయమేందో నేను చూస్తా. నేను రాజకీయం చేసినంత కాలం కల్వకుంట్ల కాలకూట విషం లాంటి కేసీఆర్ కుటుంబాన్ని అధికారంలోకి రానివ్వ. కొడంగల్ బిడ్డగా ఈ గడ్డ మీద నుంచి శపథం చేస్తున్నా. నేను రాజకీయాల్లో ఉన్నంత కాలం కేసీఆర్ కుటుంబానికి అధికారం అనేది ఓ కల. బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ చరిత్ర గతమే. మీ పార్టీకి, మీకు భవిష్యత్ లేదు. రాష్ట్రానికి నీ తరఫున ఒరిగేదేమీ లేదు. తెలంగాణ భవిష్యత్ కాంగ్రెస్సే'అని రేవంత్ అన్నారు. బుధవారం నారాయణపేట



2లో

## ముఖ్యమంత్రి మార్పా, ఈ ప్రచారం ఎందుకు జరుగుతోంది?

- ముఖ్యమంత్రి పదవి విషయంలో ఎలాంటి విభేదాలు లేవని వెల్లడి
- మీడియాలో మాత్రమే ఊహాగానాలు వస్తున్నాయన్న శివకుమార్
- పార్టీలో లేదా ప్రభుత్వంలో 'మార్పు'పై ఎలాంటి చర్చ లేదని స్పష్టీకరణ



## "అరుణాచల్ ప్రదేశ్"పై చైనా కన్ను..

తన ప్రధాన ఆసక్తుల్లో ఒకటిగా ఎర్కొన్న డ్రాగన్ కంట్రీ..

యూఎస్ నివేదికలో కీలక విషయాలు..

2లో



## రాహుల్ గాంధీని కలిసిన ఉన్నావ్ అత్యాచార బాధితురాలు..

నిందితులు సెంగార్‌ను హైకోర్టు విడుదల చేయడంపై ఆగ్రహం..



2లో

## ఆరావళి మైనింగ్‌పై వెనక్కి తగ్గిన కేంద్రం..

- ఆరావళి పర్వతాల్లో కొత్త మైనింగ్ లీజులపై పూర్తి నిషేధం విధించిన కేంద్రం
- రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ ఆదేశాలు
- ఢిల్లీ నుంచి గుజరాత్ వరకు విస్తరించిన పర్వతశ్రేణికి వర్తింపు
- సుస్థిర మైనింగ్ కోసం ప్రత్యేక ప్రణాళిక రూపకల్పనకు ఐసీఎఫ్‌ఆర్‌ఈకి బాధ్యత
- ఇప్పటికే ఉన్న గనులపై మరింత కఠిన నిబంధనలు అమలు

# 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యం

- స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధనపై సీఎం చంద్రబాబు సమీక్ష
- 20 లక్షల ఉద్యోగాల కల్పనే మొదటి ప్రాధాన్యత అని స్పష్టీకరణ
- పది సూత్రాలను పది మిషన్లుగా అమలు చేయాలని అధికారులకు ఆదేశం
- నీటి భద్రత, వ్యవసాయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచన
- 'మేడ్ ఇన్ ఆంధ్ర' బ్రాండ్‌ను ప్రపంచవ్యాప్తం చేయాలని దిశానిర్దేశం



స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్య సాధన కోసం రూపొందించిన పది సూత్రాలను పది మిషన్లుగా స్వీకరించి పనిచేయాలని సీఎం చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. పాలనలో వేగాన్ని పెంచి, ప్రజలకు సత్వర సేవలు అందించేందుకు ప్రతి ప్రభుత్వ శాఖ పనితీరును తెలిపే ప్రత్యేక సూచికలను (ఇండికేటర్లు) సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. సచివాలయంలో ఇవాళ ఆయన స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలు, పది సూత్రాల అమలుపై నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే అత్యంత ప్రాధాన్యతాంశమని స్పష్టం చేశారు. నైపుణ్యం పోర్టల్ ద్వారా ఉద్యోగాల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలని సూచించారు. జీరో పావర్టీ మిషన్‌లో భాగంగా రాష్ట్రంలోని 30 లక్షల పేద కుటుంబాలకు సంక్షేమ పథకాల ద్వారా కలిగే ప్రయోజనాన్ని అంచనా వేయాలని, ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యమన్నారు.

## మాట నిలబెట్టుకున్న పవన్ కల్యాణ్..
## మూడేళ్ల హామీ నెరవేర్చిన డిప్యూటీ సీఎం

- ఇచ్చిన మాట ప్రకారం ఇండ్ల నాగేశ్వరమ్మను కలిసిన జనసేనాని
- ఆమెకు రూ.50 వేల సాయం, మనవడి చదువుకు రూ.లక్ష ప్రకటన
- ప్రతి నెలా రూ.5 వేల వ్యక్తిగత సహాయానికి హామీ ఇచ్చిన పవన్
- ఇప్పటం గ్రామంలో భావోద్వేగ వాతావరణం

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఈరోజు గుంటూరు జిల్లా ఇప్పటం గ్రామాన్ని సందర్శించారు. మూడేళ్ల క్రితం ఇచ్చిన హామీ మేరకు అక్కడ నివసిస్తున్న వృద్ధురాలు ఇండ్ల నాగేశ్వరమ్మను ఆయన కలిశారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న పవన్ కల్యాణ్, ఆప్యాయంగా ఆమెను ఆలింగనం చేసుకున్నారు.

మిగతా 2లో





2లో

## విషయం లేకే విషకూతలు

- అహంకారం తలకెకి ఉన్మాదిలా ప్రవర్తిస్తున్న రేవంత్‌ను ప్రజలు క్షమించరు
- మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోస్గి సభలో కేసీఆర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలు, తిట్ల దండకంపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కొత్త సినిమాల టికెట్ల రేట్ల పెంపుపై మంత్రి కందుల దర్గేష్ వ్యాఖ్యలు..

- ప్రతి సారి సినిమా టికెట్ రేట్లు పెంచడం వల్ల ఇబ్బందులు..
- టికెట్ రేట్లకు సంబంధించి ఒకే జీవో ఉండేలా నిర్ణయం..
- పెద్ద బడ్జెట్ సినిమా... ఆర్టిస్ట్‌ల రెమ్యునరేషన్ పై కూడా చర్చించి నిర్ణయం



2లో

## బీఆర్ఎస్ హయాంలో ఇరిగేషన్ శాఖకు 'చీకటి రోజులు'..

- పాలమూరు ఎత్తిపోతలపై బీఆర్ఎస్‌కు చిత్తశుద్ధి లేదన్న ఉత్తమ్
- కాళేశ్వరం పేరుతో వేల కోట్లు.. ఫలితం శూన్యం
- కృష్ణా జలాల విషయంలో బీఆర్ఎస్ ఘోర వైఫల్యం
- మూడేళ్లలో ఎస్‌ఎల్బీసి పూర్తి చేస్తామని హామీ



# 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)జ

నీటి భద్రతను కీలక మిషన్‌గా పరిగణించి, నీటి వనరుల సమర్థ వినియోగంపై దృష్టి పెట్టాలని సీఎం చంద్రబాబు తెలిపారు. నీటి ఆడిట్ నిర్వహించాలని, వివాదాలకు తావులేకుండా చూడాలని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలు సస్యశ్యామలంగా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని పేర్కొన్నారు. రైతుల ఆత్మహత్యల నివారణకు పటిష్టమైన కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. 'మేడ్ ఇన్ ఆంధ్ర' బ్రాండ్‌ను ప్రపంచవ్యాప్తంగా ప్రోత్సహించాలని, అరకు కాఫీ తరహాలో రాష్ట్ర ఉత్పత్తులకు నాణ్యతతో కూడిన గుర్తింపు తీసుకురావాలని సీఎం సూచించారు. రవాణా వ్యయాన్ని తగ్గించేందుకు లాజిస్టిక్స్ మాస్టర్ ప్లాన్, స్వచ్ఛాంధ్ర కోసం సర్క్యులర్ ఎకానమీ, సాంకేతికత వినియోగంతో పౌర సేవలను సులభతరం చేయడం వంటి అంశాలపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఆరావళి మైనింగ్‌పై వెనక్కి తగ్గిన కేంద్రం..

ఆరావళి పర్వత శ్రేణుల పరిరక్షణ దిశగా కేంద్ర ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పర్వత శ్రేణిలో కొత్తగా ఎలాంటి మైనింగ్ లీజులు మంజూరు చేయవద్దని పూర్తిస్థాయిలో నిషేధం విధిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఢిల్లీ నుంచి గుజరాత్ వరకు విస్తరించి ఉన్న మొత్తం ఆరావళి ప్రాంతానికి ఈ ఆదేశాలు వర్తిస్తాయని కేంద్ర పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ (%వీశీజుఖీడజజ%) స్పష్టం చేసింది. అక్రమ, అనియంత్రిత మైనింగ్‌కు అడ్డుకట్ట వేయడంతో పాటు ఈ పర్వతాలను ఒకే భౌగోళిక వ్యవస్థగా పరిరక్షించడమే తమ లక్ష్యమని కేంద్రం పేర్కొంది. ఈ నిషేధాన్ని మరింత పటిష్ఠంగా అమలు చేసేందుకు గాను ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫారెస్ట్రీ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ (%×జఖీ=జు%)కు కీలక బాధ్యతలు అప్పగించింది. ప్రస్తుతం ఉన్న నిషేధిత ప్రాంతాలకు అదనంగా, మైనింగ్‌ను శాశ్వతంగా నిషేధించాల్సిన మరిన్ని ప్రాంతాలను శాస్త్రీయంగా గుర్తించాలని ఆదేశించింది. అలాగే మొత్తం ఆరావళి ప్రాంతానికి 'సుస్థిర మైనింగ్ యాజమాన్య ప్రణాళిక'ను రూపొందించాలని సూచించింది. ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు అనుగుణంగానే ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే అనుమతులతో నడుస్తున్న మైనింగ్ కార్యకలాపాలపై మరింత కఠిన నిబంధనలు అమలు చేయాలని, పర్యావరణ నిబంధనలను తప్పనిసరిగా పాటించేలా చూడాలని కేంద్రం రాష్ట్రాలకు స్పష్టం చేసింది. భూగర్భ జలాలను పరిరక్షించడంలో ఆరావళి పర్వతాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, వాటి సంరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించింది.

## ముఖ్యమంత్రి మార్పా, ఈ ప్రచారం ఎందుకు జరుగుతోంది?

కర్ణాటక కాంగ్రెస్ పార్టీలో నాయకత్వ మార్పు, ముఖ్యమంత్రి పదవి అంశంపై ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డీకే. శివకుమార్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. నాయకత్వ మార్పు అంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఆయన కొట్టిపారేశారు. ముఖ్యమంత్రి పదవి కోసం తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవని చెప్పడం గమనార్హం. "అసలు ఈ ఊహాగానాలు ఎక్కడి నుంచి వస్తున్నాయి? మీడియాలో మాత్రమే ఈ ప్రచారం జరుగుతోంది. పార్టీలో లేదా ప్రభుత్వంలో ఎక్కడా ఎటువంటి ప్రచారం జరగడం లేదు" అని న్యూఢిల్లీలోని కర్ణాటక భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పేర్కొన్నారు. మిగతా రెండున్నరేళ్లు ఉప ముఖ్యమంత్రిగా కొనసాగడం మీకు సమ్మతమేనా అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ, పార్టీలో పదవుల కంటే కార్యకర్తగా ఉండటమే తనకు సంతోషమని పేర్కొన్నారు. కార్యకర్త అనేది తనకు శాశ్వత పదవి అని, 1980 నుండి కార్యకర్తగా ఉన్నానని, భవిష్యత్తులోనూ కొనసాగుతానని అన్నారు. ప్రస్తుతం ఢిల్లీలో తమ పార్టీకి చెందిన కీలక నాయకులు ఎవరూ లేరని, అందుకే కలవడం లేదని వెల్లడించారు. మల్లికార్జున ఖర్గే బెంగళూరులో ఉండగా, రాహుల్ గాంధీ పర్యటన ముగించుకుని వచ్చారని, కాబట్టి ఆయనను ఇబ్బంది పెట్టడం ఇష్టం లేదని తెలిపారు. ముఖ్యమంత్రిగా తానే పూర్తి కాలం కొనసాగుతానని సిద్ధరామయ్య ఇటీవల అసెంబ్లీలో ప్రకటించారు. ఆ తర్వాత ఇరువురి మధ్య మాటల యుద్ధం నడిచింది. ఇలాంటి సమయంలో శివకుమార్ చేసిన తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

## "అరుణాచల్ ప్రదేశ్"పై చైనా కన్ను..

భారత అంతర్భాగమైన "అరుణాచల్ ప్రదేశ్" తమదే అని, అది దక్షిణ టిబెట్‌లో భాగమని చైనా ఎప్పటి నుంచో వాదిస్తోంది. అయితే, ఎప్పటికప్పుడు అరుణాచల్ తమ దేశం నుంచి విడదీయలేని అంతర్భాగమని భారత్ కౌంటర్ ఇస్తోంది. ఇదిలా ఉంటే, తాజాగా అమెరికన్ కాంగ్రెస్‌కు సమర్పించిన పెంటగాన్ నివేదికలో, అరుణాచల్ ప్రదేశ్ చైనా 'ప్రధాన ఆసక్తుల్లో' ఒకటిని చెప్పింది. అరుణాచల్‌పై చైనా రాజీకి, చర్చలకు సిద్ధంగా లేదని నివేదిక పేర్కొంది. చైనాలోని కమ్యూనిస్ట్ ప్రభుత్వం తైవాన్, దక్షిణ చైనా సముద్రంలోని వివాదస్పద ప్రాంతాలు, జపాన్ సమీపంలోని సెన్‌కాకు దీవులతో పాటు అరుణాచల్ ప్రదేశ్‌ను తన ప్రధాన ఆసక్తుల్లో ఒకటిగా చేర్చిందని నివేదిక పేర్కొంది. చైనా అధికారుల ప్రకారం, వివాదాస్పద భూభాగాలతో సహా దేశ ఏకీకరణను 2049 నాటికి సాధించాలని, "చైనా జాతీయ మహా పునరుజ్జీవనం" అవసరమని చెబుతున్నారు. ఆ దశలో చైనా ప్రపంచ స్థాయిలో కొత్త శక్తిగా ఎదిగి, యుద్ధంలో గెలిచే సామర్థ్యం ఉన్న ప్రపంచస్థాయి సైన్యాన్ని కలిగి ఉంటుందని నివేదిక పేర్కొంది.

## రాహుల్ గాంధీని కలిసిన ఉన్నావ్ అత్యాచార బాధితురాలు..

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన "ఉన్నావ్ అత్యాచారం" కేసులో దోషిగా తేలిన మాజీ బీజేపీ ఎమ్మెల్యే కుల్దీప్ సింగ్ సెంగార్‌కు ఢిల్లీ హైకోర్టు ఉపశమనం ఇచ్చింది. సెంగార్ ఈ కేసులో తనపై వచ్చిన ఆరోపణల్ని, జైలు శిక్షను సవాల్ చేశాడు. హైకోర్టు సెంగార్ శిక్షను నిలిపివేస్తూ బెయిల్ మంజూరు చేసింది. ఆయన ఇప్పటికే 7 ఏళ్ల 5 నెలల జైలు శిక్ష పూర్తి చేయడంతో న్యాయస్థానం ఈ నిర్ణయం తీసుకుంది. అయితే, ఆయనకు బెయిల్ ఇవ్వడంపై బాధితురాలు, ఆమె తల్లి ఢిల్లీలో ఆందోళనకు దిగారు. తమకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీలో ఆందోళన చేస్తున్నవారిని పోలీసులు బలవంతంగా అక్కడి నుంచి తరలించడం వివాదస్పమైంది. ఇదిలా ఉంటే, తమకు న్యాయం చేయాలని కోరుతూ, ఉన్నావ్ అత్యాచార కేసులో బాధితురాలు,ఆమె తల్లి ఈ సాయంత్రం కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీని కలిశారు.

# మళ్లీ.. అధికారం మాదే: సీఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)జ

జిల్లా కోస్గిలోని ఓ ఫంక్షన్ హాల్లో బుధవారం కొడంగల్ నియోజక వర్గంలోని పంచాయతీ పాలకవర్గాల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. నూతన సర్పంచ్‌లకు శాలువాలు కప్పి సన్మానించిన తర్వాత సీఎం మాట్లాడారు. ఆయన మాటల్లోనే... 'కేసీఆర్.. నీ వయసు, అనుభవానికి గౌరవిస్తాం. ప్రతిపక్ష నాయకుడిగా మీకు హోదా ఉంది. శాసనసభ సమావేశాలు ఏర్పాటు చేశాం. 29 నుంచి చర్చలు జరగనున్నాయి. ఆ రోజు మీరు అడిగినన్ని రోజులు అసెంబ్లీ నడిపిస్తాం. మీరు చెప్పినవన్నీ చర్చకు పెడతాం. ముఖాముఖి చర్చిద్దాం. వెనుక మాట్లాడి.. వెనుక ఉరుకుడు కాదు. అభివృద్ధి, రైతు భరోసా, రుణమాఫీ, ఆడబిడ్డలకు ఇచ్చిన ఉచిత బస్సు మీద మాట్లాడుదామా చెప్పండి. లేకపోతే మీరు ఏం కోరుకుంటారో చెప్పండి. అప్పులా, నీళ్లా, మీరు కట్టి కూలిన కాళేశ్వరమా, టెలిఫోన్ ట్యాపింగా, ఇంకా అభివృద్ధి మీదనా. షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లపైనా.. దేనిపైనైనా నేను సిద్ధం. మీరు మొహం చాటేసి.. ఖాళీగా ఉన్నప్పుడు పార్టీ ఆఫీస్‌కు వచ్చి.. పది మంది చెంచాలను పెట్టుకుని వారి ముందు పొంకనాలు కొట్టుడు కాదు. రంగారెడ్డి, నల్లగొండ, మహబూబ్‌నగర్ అంటూ సభ పెడతాడట. మీరు ఎక్కడైనా పెట్టుకోండి. నేను వద్దన్నానా. ఎన్నికలు ముగిసినయ్.. ఇంకా సందులకు రమ్మంటే ఎలా? చర్చ చేయడానికి సభ ఉంది. ప్రజలు అసెంబ్లీలో చర్చ చేయమని చెబుతుంద్రు. ఎవరేం మాట్లాడుతారో వారు వింటరు. ఆ తర్వాత విజ్ఞులైన ప్రజలే తీర్మానం చేస్తరు.



**ఇంత ఓడగొట్టినా సిగ్గు లేదా..**

కేసీఆర్ తన ఫామ్‌హౌస్‌నే బందీఖానా చేసుకున్నడు. ఆయన్ను అరెస్ట్ చేసి చర్లపల్లి, చంచల్‌గూడకు పంపించినా ఇదే అయితది. ప్రభుత్వానికి తిండి బరువు. ఆయన మీద ఒక్క కేసూ పెట్టలేదు. కేసీఆర్ నా మీద 181 కేసులు పెట్టి చర్లపల్లి, చంచల్‌గూడ జైల్లో బంధించాడు. నన్ను ఎన్నో రకాలుగా సతాయించాడు. ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు పేదలను ఆస్తులను గుంజుకుంద్రు. కేసులు పెట్టి హింసించింద్రు. నాకు ఈ బాధ్యత వచ్చాక ఆలోచన చేశా. బాధను దృష్టిలో పెట్టుకుని పగ సాధించే కార్యక్రమం పెట్టుకుంటే రాష్ట్రానికి నష్టం జరుగుతుందని భావించా. పైన దేవుడు చూస్తున్నడు. వాళ్ల పాపాలన్నీ దేవుడు మిత్తితో తీరుస్తుండు. నేను సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన రోజే ఆయన నడుం ఇరిగింది. అసెంబ్లీలో ఓడగొట్టినం. పార్లమెంట్ ఎన్నికల్లో గుండుసున్నా చేసినం. ఇటీవల జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బోరబండలో బండ కింద పాతిపెట్టినం. సర్పంచ్ ఎన్నికల్లో రాష్ట్రంలోని 12,726 స్థానాల్లో 8,335 మందిని గెలిపించుకున్నాం. ఇంత ఓడగొట్టినా సిగ్గు లేదా?

**నన్ను గెలక్కు.. అన్నీ చూశా..**

నా తోలు తీస్తానని అంటావా.. షేక్‌పేటలో మటన్ కొట్టు మస్తాన్ ఉంటడు. ఆయన రోజూ మేకలు కోసి మండి నడుపుతుంటడు. కేసీఆర్ ఖాళీగా ఉన్నడు. తోలు తీస్తడు.. ఆయనకు నౌకరీ ఇవ్వమని చెప్పిన. నౌకరీ అయ్యాక ఇంటికి పోయేటప్పుడు దావత్‌కు ఉచితంగా ఇంత బోటి, కాళ్లు, తలకాయ పెట్టు పాపం.. సాయంత్రం రెండేసేటప్పుడు తీసుకుంటడని. మాజీ సీఎంగా, రాష్ట్ర మంత్రిగా, కేంద్ర మంత్రిగా, సీఎంగా పనిచేశానని చెప్పుకునే నువ్వు ఇలాంటి మాటలా మాట్లాడేది. మేము ఫ్యూచర్ సిటీ కడుతుంటే తొక్క, తోలు అంటవా. మా సర్పంచులు వచ్చారు. నువ్వు తోలు తీసుడు కాదు. నిన్ను చీల్చి చింతకు కట్టి చింతమడకలో వేలాడదీసి కొడ్తరు. కొడంగల్ వస్తవా.. మమ్మల్నే చింతమడకకు రమ్మంటవా. ఒక్కటైనా అక్కరకొచ్చే మాట మాట్లాడావా? నన్ను గెలక్కు. నేను అన్నీ చూసిన. నల్లమల అడవుల నుంచి వచ్చిన.

హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగం పడిపోయిందని కేసీఆర్ కొడుకు కేటీఆర్ విమర్శిస్తడు. తండ్రి ఏమో ప్రభుత్వం రియల్ దందా చేస్తోందంటడు. రియల్ ఎస్టేట్ బిజినెస్ వల్ల అభివృద్ధి జరుగుతుంది. వ్యాపారం, ఆదాయం పెంచుతుంది. నేను అయ్య పేరు చెప్పి మంత్రిని కాలే. పాస్‌పోర్టు బ్రోకర్ల దందా చేయలే. ఆంధ్రలోని గుంటూరు, గుడివాడలో చదువుకున్న నీకేం తెలుసు తెలంగాణ గురించి. మీ జాతినంతా తెచ్చుకో.. మా ఊరికొస్తవా? లేదా మేమే మీ ఊరికి రావాలా? గతంలో గజ్వేల్ వచ్చి చూడు అన్నావ్. లక్షల మంది కార్యకర్తలతోపోయి తొక్కితే పాతాళానికి పోయినవ్. మేం కక్ష సాధింపు రాజకీయాలు చేయం. ఎవరి సొమ్ము గురించి ఆలోచన చేయం. మా కాళ్లలో కట్టెలు పెడితే మాత్రం ఊకోం. మా సంగతి చూపిస్తాం.

# విషయం లేకే విషకూతలు

(మొదటి పేజీ తరువాయి)జ


అమలుహెదనలో విఫలమైనప్పుడు, నిజాలు చెప్పే దమ్ములేనపుడు దివాళాకోరు రాజకీయాలు చేసే వ్యక్తులకు మిగిలేది దికుమాలిన వ్యక్తిగత దూషణలు మాత్రమేనని విమర్శించారు. పాలనపై దృష్టి లేనప్పుడు, ఇచ్చిన హామీలపై ధ్యాస లేనప్పుడు, ప్రతిపక్షం నిలదీతకు సమాధానం చెప్పలేక చతికిలపడినప్పుడు వచ్చేవి ఇలాంటి రోత మాటలేనని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి రాక్షస భాష, చిల్లర చేష్టలు, వెకిలి వేషాలను తెలంగాణ సమాజం సునిశితంగా గమనిస్తున్నదని తెలిపారు. అహంకారం తలకెకి ఉన్మాదిలా ప్రవర్తిస్తున్న రేవంత్‌రెడ్డిని తెలంగాణ ప్రజలు క్షమించరని, 2028 ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తారని బుధవారం ఒక ప్రకటనలో హరీశ్‌రావు హెచ్చరించారు.

**ఎందుకంత ఉలికిపాటు?: వాసుదేవరెడ్డి**

తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ ఒక్క ప్రెస్‌మీట్ పెట్టి, ప్రజలకు వాస్తవాలు తెలిపే ప్రయత్నం చేస్తేనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిలుచున్న చోటే భూకంపం వచ్చినట్టయిందని, ఆయన గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని బీఆర్‌ఎస్ నేత కేతిరెడ్డి వాసుదేవరెడ్డి ధ్వజమెత్తారు. కేసీఆర్ తన ప్రెస్‌మీట్‌లో రేవంత్‌రెడ్డి పేరు కూడా ప్రస్తావించలేదని ఎద్దేవా చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేసీఆర్ మాటలతో సీఎం రేవంత్ ఎందుకంత ఆత్రుత పడుతున్నాడో తెలియడం లేదని, ఆ తొందరెందుకో? ఉలిక్కిపాటు ఏమిటి అని ప్రశ్నించారు. రోజూ 'కేసీఆర్ పనై పోయింది' అంటూ మాట్లాడే రేవంత్‌రెడ్డికి 48 గంటలుగా ప్రశాంతత కరువైనట్టుగానే కనిపిస్తున్నదని ఎద్దేవా చేశారు.

**మహానేతపై దూషణలా: విజయ్‌కుమార్**

కేసీఆర్‌ను ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి కోస్గి సభలో చేసిన వ్యాఖ్యలను బీఆర్‌ఎస్ సీనియర్‌నేత కురువ విజయ్‌కుమార్ తీవ్రంగా ఖండించారు. తెలంగాణను సాధించిన మహానేతపై వ్యక్తిగత దూషణలకు దిగడం దుర్మార్గమని మండిపడ్డారు. దమ్మంటే కేసీఆర్ ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని హితవు పలికారు.



## కొత్త సినిమాల టికెట్ల రేట్ల పెంపుపై మంత్రి కందుల దర్గేష్ ఆసక్తికర వ్యాఖ్యలు

కొత్త సినిమా విడుదల అయినప్పుడు అప్పటికప్పుడు టికెట్ ధరలు పెంచకుండా ఒక సమగ్ర విధానం అమలు చేస్తాం అన్నారు మంత్రి కందుల దుర్గేష్.. అటు సినిమా పరిశ్రమకు.. ఇటు సినీ ప్రేక్షకులకు న్యాయం జరిగేలా టికెట్ రేట్లు ఉండేలా చర్చలు జరుపుతున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో సినిమా టికెట్ రేట్ల కు సంబంధించి ప్రభుత్వం ఇవాళ సమావేశం నిర్వహించింది. సినిమా ప్రముఖులు%ౌ% ప్రభుత్వ ఉన్నతాధికారులు తో సమావేశం నిర్వహించారు.. ప్రతి సారి కొత్త సినిమా విడుదల అయినప్పుడు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోనున్నారు. సినిమా టికెట్ రేట్లు పెరిగి.. సినిమాకు వెళ్లి పాప్ కార్న్ కనుక్కోవడం కూడా కష్టంగా మారిందన్నారు దర్శకుడు తేజ. అయితే, ప్రతి సారి సినిమా టికెట్ రేట్లు పెంచడం వల్ల ఇబ్బందులు వస్తున్నాయి అన్నారు దుర్గేష్.. టికెట్ రేట్లకు సంబంధించి ఒకే జీవో ఉండేలా నిర్ణయం తీసుకుంటామని తెలిపారు..

## మాట నిలబెట్టుకున్న పవన్ కల్యాణ్.. మూడేళ్ల హామీ నెరవేర్చిన డిప్యూటీ సీఎం

ఈ సందర్భంగా నాగేశ్వరమ్మకు రూ.50 వేల ఆర్థిక సహాయం అందిస్తానని, ఆమె మనవడి విద్య కోసం మరో రూ.లక్ష అందజేస్తానని పవన్ కల్యాణ్ ప్రకటించారు. అంతేకాదు తన జీతం నుంచి ప్రతి నెలా రూ.5 వేల సాయం చేస్తానని హామీ ఇచ్చారు. "నాలుగు రోజులుగా రావాలనుకున్నాను కానీ అధికారిక పనుల వల్ల వీలుకాలేదు. ఈరోజు మాత్రం మీకిచ్చిన మాట నిలబెట్టుకోవడానికి అన్ని పనులు వాయిదా వేసుకుని వచ్చాను" అంటూ పవన్ భావోద్వేగంగా మాట్లాడారు. 2022 నవంబర్‌లో పవన్ కల్యాణ్ ఇప్పటం గ్రామాన్ని సందర్శించిన సంగతి తెలిసిందే. జనసేన ఆవిర్భావ దినోత్సవ సభ కోసం భూములు ఇచ్చిన గ్రామస్తుల ఇళ్లు అప్పటి వైసీపీ ప్రభుత్వ హయాంలో రోడ్డు విస్తరణ పేరుతో కూల్చివేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఆ సమయంలో నాగేశ్వరమ్మ పవన్ కల్యాణ్‌ను కలిసి, ఎన్నికల్లో గెలిచిన తర్వాత తన ఇంటికి రావాలని కోరగా ఆయన మాటిచ్చారు. 2024 ఎన్నికల్లో టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి అధికారంలోకి రావడంతో పవన్ కల్యాణ్ తన మాటను నిలబెట్టుకుంటూ ఇప్పటం గ్రామానికి వచ్చారు.

## బీఆర్‌ఎస్ హయాంలో ఇరిగేషన్ శాఖకు 'చీకటి రోజులు'

తెలంగాణ రాష్ట్ర సాగునీటి రంగంపై గత పదేళ్లలో జరిగిన విధ్వంసాన్ని ఎండగడుతూ రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శాసనసభలో కీలక వ్యాఖ్యలు చేశారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి పాలమూరు ఎత్తిపోతల పథకం పూర్తి చేయాలనే కనీస చిత్తశుద్ధి లేదని ఆయన ధ్వజమెత్తారు. కృష్ణా జలాల్లో తమ వాటాగా ఉన్న 299 టీఎంసీల నీటిలో పాలమూరు–నల్గొండ జిల్లాల ప్రాజెక్టుల కోసం కేసీఆర్ ప్రభుత్వం ఏనాడూ గట్టిగా డిమాండ్ చేయలేదని మండిపడ్డారు. పదేళ్ల సుదీర్ఘ పాలనలో బీఆర్‌ఎస్ ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేకపోయిందని, కానీ కాళేశ్వరం పేరుతో వేల కోట్లు ఖర్చు చేస్తే చివరికి మూడు బ్యారేజీలు కూలిపోయే పరిస్థితి వచ్చిందని ఆయన విమర్శించారు. గత పాలకుల నిర్వాకం వల్ల పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి ఏకంగా 27 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినప్పటికీ, కనీసం ఒక్క ఎకరాకు కూడా నీరు అందించలేకపోయారని మంత్రి ఉత్తమ్ ఎద్దేవా చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇరిగేషన్ శాఖకు ఎంతో మంచి పేరు ఉండేదని, కానీ బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చాక కేవలం కమిషన్ల కోసమే ప్రాజెక్టులను మార్చారని ఆరోపించారు. ఒక ట్రంక్ లైన్ వేసి, అందులో భారీగా లాభపడి, దానికే ఆహా ఓహో అంటూ సంబరాలు జరుపుకోవడం వారి స్థాయికి నిదర్శనమని విమర్శించారు. ఏపీ ప్రభుత్వం రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు చేపట్టినప్పుడు, వాటిని ఆపాలని కోరుతూ కేంద్రం అపెక్స్ మీటింగ్ ఏర్పాటు చేస్తే, అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆ సమావేశానికి హాజరుకాకపోవడం ఇరిగేషన్ శాఖ చరిత్రలోనే ఒక 'చీకటి రోజు' అని ఆయన అభివర్ణించారు. బీఆర్‌ఎస్ వైఫల్యాలను గణాంకాలతో వివరిస్తూ, 2004 నుండి 2014 వరకు 715 టీఎంసీల కృష్ణా జలాలు బేసిన్ దాటి వెళ్తే, బీఆర్‌ఎస్ పదేళ్ల హయాంలో ఏకంగా 1442 టీఎంసీల నీళ్లు బేసిన్ దాటి బయటకు వెళ్లిపోయాయని మంత్రి వెల్లడించారు. ఎస్‌ఎల్బీసి పనులను పదేళ్లలో పూర్తి చేయలేకపోయిన బీఆర్‌ఎస్, కోవిడ్ నెపం చెప్పడం హాస్యాస్పదమని, కోవిడ్ ఉన్నప్పుడు కాళేశ్వరం పనులు ఎలా పూర్తి చేశారని ఆయన ప్రశ్నించారు.

# చికాగోలో వెలిగిన 'మన' దీపాలు

## మున్నూరుకాపు బంధుత్వానికి ప్రతీకగా దసరా-దీపావళి సంబరాలు



**చికాగో / అమెరికా (వాయిస్ టుడే):** అమెరికాలో నివసిస్తున్న మున్నూరుకాపు బంధుమిత్రులు, మున్నూరుకాపు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (MANA) ఆధ్వర్యంలో, చికాగో పరిసర ప్రాంతమైన నేపర్‌విల్లే (Naperville)లోని ఒక విలాసవంతమైన క్లబ్‌హౌస్‌లో 2025 సంవత్సరానికి సంబంధించిన వార్షిక దసరా-దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రాంతీయ సమన్వయకర్త వంశీ కోడిమల స్వాగత ప్రసంగంతో కార్యక్రమం ప్రారంభమైంది. గత ఏడాదితో పోలిస్తే ఈసారి కమ్యూనిటీ సహకారంతో రికార్డు స్థాయిలో మున్నూరుకాపు బంధుమిత్రులు కుటుంబాలతో కలిసి ఈ వేడుకల్లో పాల్గొనడం విశేషంగా నిలిచింది.

క్లబ్‌హౌస్‌లోని గ్రాండ్ ఫోయర్, హాల్‌వేల్లో ప్రారంభమైన ఉత్సవ వాతావరణం, అనంతరం విశాలమైన ఆడిటోరియంలో మరింత ఉత్సాహంగా కొనసాగింది. దసరా, దీపావళి సందర్భంగా చిన్నా-పెద్దా, మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో మెరిసిపోతూ, దీపాలంకరణతో భక్తిశ్రద్ధలతో పండుగను సాంప్రదాయ వైభవంగా జరుపుకున్నారు. సెంట్రల్ హాల్ వేదికగా "మన" కమ్యూనిటీ అభివృద్ధి, అవగాహన కార్యక్రమాలు, పరస్పర సంభాషణలు కొనసాగాయి. ఎప్పటిలాగే స్థానికంగా సంప్రదాయ పద్ధతిలో సిద్ధం చేసిన అత్యుత్తమ డెక్కన్ వంటకాలు ముఖ్యంగా హైదరాబాదీ ప్రత్యేకతలతో కూడిన భోజనయిఅతిథులకు అసలు సిసలైన తెలంగాణ రుచులతో విందునిచ్చింది.

ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది పిల్లల నృత్య ప్రదర్శన. శ్వేతా కోడిమల, అంజనా ముద్దం, స్వాతి ద్యావరశెట్టి, అనితా రవీంద్రన్, పూర్ణిమ ఆకుల, శశాంక్ ముద్దం పర్యవేక్షణలో పిల్లలు చేసిన నృత్యాలు వారి కదలికలు, ఉత్సాహంతో కుటుంబ సభ్యులను మంత్రముగ్ధులను చేశాయి. అమెరికాలో "మన" (MANA) కమ్యూనిటీతో అనుబంధాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని, మిడ్‌వెస్ట్ ప్రాంత సభ్యులందరూ చురుకుగా పాల్గొనాలని కోరుతూ, ప్రతి ఒక్కరూ లైఫ్ మెంబర్‌షిప్ తీసుకోవాలని బోర్డ్ ఆఫ్ ట్రస్టీలు సాదరంగా ఆహ్వానించారు. ఈ వేడుకను విజయవంతం చేయడంలో ప్రాంతీయ సమన్వయకర్తల ఆధ్వర్యంలో వాలంటీర్లు అద్భుతమైన ఏర్పాట్లు చేశారు.

MANA ఉపాధ్యక్షుడు జయప్రకాష్ చిలుక మాట్లాడుతూ దసరా-దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. 1993 నుంచే చికాగోలోని మున్నూరుకాపు బంధుమిత్రులు కుటుంబ వాతావరణంలో కలిసి పండుగలు జరుపుకుంటున్నారని గుర్తుచేశారు. అమెరికాలోని బంధుమిత్రుల సహకారంతో గతంలో తెలంగాణలోని పేద విద్యార్థులకు కాచిగూడ మున్నూరుకాపు మహాసభ ఆధ్వర్యంలో స్కాలర్‌షిప్‌లు అందించామని తెలిపారు. తెలంగాణ నుంచి వచ్చే మున్నూరుకాపు బంధుమిత్రులను 'మీట్ అండ్ గ్రీట్' ద్వారా సన్మానించే సంప్రదాయం కొనసాగుతోందని చెప్పారు. కార్యక్రమ ముగింపులో "మన" బోర్డ్ ఆఫ్ ట్రస్టీలు జయప్రకాష్ చిలుక, కృష్ణ ముష్యం, అలాగే సలహాదారులు డా. ప్రవీణ్ పర్వతాల, డా. శ్యామ్ పుప్పాల హృదయపూర్వక ప్రసంగాలు చేశారు. కమ్యూనిటీ పరస్పర సహకారం, ఐక్యత, సేవాభావాన్ని నొక్కిచెబుతూ, పాల్గొన్న వారందరికీ మరియు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా అవగాహన కల్పించే వెబినార్‌లు, కార్యక్రమాలు కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేస్తూ, వచ్చే ఏడాది మరింత ఐక్యంగా వేడుకలు జరుపుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వంశీ కోడిమల, ఆనంద్ ఆకుల, ఆదిత్య తోట, సింహాద్రి ఇలి, రవి తోకల, నరేష్ ద్యావరశెట్టి తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మున్నూరుకాపు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (MANA) అమెరికాలోని మున్నూరుకాపు కుటుంబాలకు బలమైన నెట్‌వర్క్‌గా నిలిచి, అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తోంది.



## పోమీ బాబా పరీక్షతో సత్తా చాటిన శ్రీ చైతన్య విద్యార్థి

జూబ్లీహిల్స్.. 24 డిసెంబర్ వాయిస్ టుడే): ఎస్. ఆర్. నగర్ శ్రీ చైతన్య పాఠశాలకు 6వతరగత చెందిన కుమ్మటి వేదధరుణ్ రెడ్డి తె పోమీ బాబా లెవెల్- 2 కి సెలక్ట్ అవ్వడం ఎంతో ఆనందం. కల్గిస్తుందని పాఠశాల ప్రిన్సిపల్ మేడం లావణ్య తెలియజేశారు... వైజ్ఞానిక రంగంలో విద్యార్థులను పోటీదారులుగా నిలబెట్టుక ఈ పరీక్ష ఎంతో లాభం యకమైనదని, విద్యార్థులు ప్రజ్ఞావంతులుగా మారుటకు హెూమ్ బాబా బాల వైజ్ఞానిక పరీక్ష ఎంతో దోహదపడుతుందని గుర్తించిన ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చి దిద్దడానికి , పిల్లలను ప్రోత్సహించి ఉత్తీర్ణులుగా తీర్చిదిద్దిన లో చైతన్య పాఠశాల ఎస్. ఆర్. నగర్. ఉపాధ్యాయుతోనే సాద్యం అని నిరూపించారు...




## క్రిస్మస్ వేడుకలో పాల్గొన్న మాజీ సర్పంచ్ శ్రీమతి లక్ష్మమ్మ - రామకృష్ణ రెడ్డి

రాజేంద్ర నగర్, డిసెంబర్ 24 (వాయిస్ టుడే): రామకృష్ణారెడ్డితో కలిసి క్రిస్మస్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మణికొండ స్థానిక క్రైస్తవులు రామకృష్ణారెడ్డి నివాసంలో కేక్ కట్ చేయించి, పరస్పరం క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ శ్రీరాములు , నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్ , నాయకులు శివగంగ పాల్గొని క్రైస్తవ సమాజానికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

## సికింద్రాబాద్‌ను ప్రత్యేక కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయాలి

### లష్కర్ జిల్లా సాధన సమితి...



సికింద్రాబాద్, డిసెంబర్ 24 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని కేంద్రంగా చేసుకుని సికింద్రాబాద్ ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ లష్కర్ జిల్లా సాధన సమితి నాయకులు జీహెచ్ఎంసి కమిషనర్ ఆర్వీ కర్ణన్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షులు జి. పవన్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎస్. బాల్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ.. సికింద్రాబాద్ ప్రాంతం చారిత్రకంగా, పరిపాలనపరంగా ప్రత్యేకత కలిగి ఉందని, ప్రస్తుతం జీహెచ్ఎంసి పరిధిలో ఉండటంతో స్థానిక సమస్యలకు సరైన పరిష్కారాలు ఆలస్యమవుతున్నాయని తెలిపారు. సికింద్రాబాద్ (పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రాంతాలతో) ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తే పరిపాలన సౌలభ్యం పెరుగుతుందని, అభివృద్ధి పనులు వేగంగా జరిగే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆర్వీ కర్ణన్ సానుకూలంగా స్పందించి, ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లష్కర్ జిల్లా సాధన సమితి ఉపాధ్యక్షులు మిట్టపల్లి బాబూరావు, శైలేందర్, కోశాధికారి అజీజ్, జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ డిసెంబర్ 24(వాయిస్ టుడే): ప్రియదర్శిని మోడల్ హై స్కూల్, ప్రకాశం పంతులు నగర్ నగర్లో సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులను అభినందించి, సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో తమ ప్రతిభను కనపర్చిన పిల్లలను అభినందించారు. భవిష్యత్తులో విద్యార్థిని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, వీరు దేశ భవిష్యత్తుకు నాంది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం ప్రిన్సిపల్ సమీర్, మరియు అధ్యాపకులు, మరియు కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్ ,నారాయణ, షాకీర్, మల్లం శ్రీనివాస్, తోకల శ్రీనివాస్ పాల్గొన్నారు.



## మౌలిక వసతుల కల్పన ద్వారా ప్రజల జీవనప్రమాణాల పెంపు

### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ....

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 24(వాయిస్ టుడే): 132 - జీడిమెట్ల డివిజన్ పేట్ బషీరాబాద్ లోని వుడ్స్ ఎంక్లేవ్ నందు దాదాపు 90.00 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....మౌలిక వసతుల కల్పన, ప్రజల జీవన ప్రమాణాల పెంపు ద్వారానే అభివృద్ధి సాధ్యమని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీలలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని, రానున్న రోజుల్లో కూడా జీడిమెట్ల డివిజన్ తో పాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి, వుడ్స్ ఎంక్లేవ్ ప్రెసిడెంట్ శివరామ కృష్ణ, జనరల్ సెక్రెటరీ తోట భిక్షపతి, ట్రెజరర్ నర్సింహా రెడ్డి, కమిటీ సభ్యులు ఉదయ్, శ్రీహరి రెడ్డి, సురేష్, రాజేందర్ రెడ్డి, పాండురంగ, మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, బిఆర్ఎస్ నాయకులు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, సమ్మయ్య నేత, కాలే గణేశ్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్టియన్ సమాజానికి ఎంపీ వద్దిరాజు రవిచంద్ర క్రిస్మస్ శుభాకాంక్షలు



**హైదరాబాద్ (వాయిస్ టుడే):** క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర క్రిస్టియన్ సమాజానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఏసు ప్రభువు జన్మదినాన్ని ప్రపంచవ్యాప్తంగా క్రిస్టియన్ సోదర సోదరీమణులు అత్యంత పవిత్రంగా భావిస్తూ క్రిస్మస్ పండుగను భక్తి, శ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకుంటారని ఆయన పేర్కొన్నారు. ఏసుక్రీస్తు బోధించిన ప్రేమ, దయ, శాంతి, సామరస్యం, కరుణ వంటి విలువలు ఆనాడు మాత్రమే కాక నేటికీ, ఏనాటికీ ఆచరణీయమని అన్నారు.

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తన పాలనలో అన్ని మతాలను సమదృష్టితో ఆదరించారని, రాష్ట్రంలో శాంతి, మత సామరస్యం వెల్లివిరిసిందని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు. మైనారిటీల సంక్షేమం, అభ్యున్నతికి కేసీఆర్ ప్రభుత్వం విశేష ప్రాధాన్యతనిచ్చిందన్నారు. మైనారిటీలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో పెద్ద సంఖ్యలో గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి, ఇంగ్లీష్ మాధ్యమంలో నాణ్యతతో కూడిన ఉచిత విద్యను అందించారని తెలిపారు. విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే యువతకు ఓవర్సీస్ స్కాలర్‌షిప్ రూపంలో ఒక్కొక్కరికి రూ.20 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించారని వివరించారు. క్రిస్మస్ సందర్భంగా ప్రార్థనాస్థలాల మరమ్మత్తులు, సుందరీకరణకు నిధులు కేటాయించడంతో పాటు, పేదలకు నూతన వస్త్రాలు పంపిణీ చేసి, ఎల్‌బీ స్టేడియంలో వేలాదిమందికి విందు ఏర్పాటు చేశారని తెలిపారు. క్రిస్టియన్ సోదర సోదరీమణులు ఈ పండుగను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి భక్తిభావంతో, శాంతియుత వాతావరణంలో ఆనందంగా జరుపుకోవాలని ఎంపీ వద్దిరాజు ఆకాంక్షిస్తూ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా Hybiz TV బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డ్స్-2025 ఎంట్రప్రెన్యూర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు



దేశంలోని ప్రముఖ వ్యాపార మీడియా వేదిక Hybiz TV నిర్వహించిన బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డ్స్-2025 3వ ఎడిషన్ కార్యక్రమంలో జీవిత బీమా రంగంలో అసాధారణమైన ప్రొఫెషనల్ సేవలందించిన ప్రముఖ బీమా నిపుణులు కౌటికె విఠల్ ఎంట్రప్రెన్యూర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు ఘనంగా ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం హైదరాబాద్‌లోని Novotel Hotel, Hitech Cityలో జరిగింది. ఈ అవార్డును మిస్ యూనివర్స్ తెలంగాణ కేష్వి చావుడా మరియు ఏవీపీ చక్రవర్తి చేతులమీదుగా కౌటికె విఠల్ కౌటికె ఆదిత్య ప్రధానం చేయబడిందినాలుగు దశాబ్దాలకు పైగా జీవిత బీమా రంగంలో నిరంతర సేవలందిస్తున్న కౌటికె విఠల్ ప్రస్తుతం %హా×జ శీట ×అ౦ఖు% కు అనుబంధంగా దేశంలోని నంబర్%-%1 చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ గా విశేష గుర్తింపు పొందా%శీ%కేవలం పాలసీలు విక్రయించడమే కాకుండా,కస్టమర్ల అవసరాలను లోతుగా విశ్లేషించి,వయస్సు, ఆదాయం కుటుంబ బాధ్యతలు భవిష్యత్ లక్ష్యాలకు అనుగుణంగా సంపూర్ణ ఆర్థిక భద్రతా పరిష్కారాలు అందించడం ఆయన సేవల ప్రత్యేకత నిలిచారు.



## సాయి యాదవ్ నివాసంలో అంగరంగ వైభవంగా అయ్యప్ప పడి పూజ

నాచారం, డిసెంబర్ 24 (వాయిస్ టుడే)సాయి యాదవ్ తార్నాక లోనీ అపార్ట్మెంట్ లోని నివాసంలో అయ్యప్ప స్వామికి అభిషేకం, అయ్యప్ప పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. రమేష్ గురుస్వామి ఆధ్వర్యంలో వారి బృందం అయ్యప్ప స్వాములు భజన పాటలు పడుతూ అయ్యప్ప పడిపూజలో పాల్గొన్నారు. పడి పూజకు అయ్యప్ప భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి అయ్యప్ప భజనలు చేస్తూ తన్మయత్వం పొందారు. అన్నదాన ప్రభువు కుటుంబ సభ్యులు యాదగిరి యాదవ్, స్వరూప, కిషోర్ యాదవ్, ప్రణయ, రోజా, సాయి యోక్షిత్ యాదవ్, లక్షిక, కృషిక, చన్విక, గురు స్వాములు సదా, ఎల్.ఎల్.బి శ్రీనివాస్, బాబా అశోక్, రైల్వే శ్రీనివాస్, చరణ్ గౌడ్, స్వరాజ్, సత్తి, నాగరాజు, హరి, చంద్రకాంత్ యాదవ్ తో పాటు పలువురు అయ్యప్పలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామివారికీ లక్ష పుష్పార్చన

జూబ్లీహిల్స్ 24 డిసెంబర్ (వాయిస్ టుడే): బోరబండ ఎన్ఆర్ఆర్ పురం సైటు కాలనీలో ఉన్న శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం లో స్వామి వారికీ లక్ష పుస్పార్చన కార్యక్రమం నిర్వహాయించిన శివ శంకర్ గురు స్వామి దంపతులచేతులమీదుగా పూజల కార్యక్రమం నిర్వహించరు. ఇందులో భాగంగా అన్నప్రాసదా కార్యక్రమం బాలకృష్ణ గురు స్వామి సన్నిదానం వారు నిర్వహించారు.. పూజలో పాల్గొన్న వార్లు అధ్యక్షులు.. జి లక్ష్మణ్ గౌడ్.. కాసిరావు..విజయ్.. సత్య.. గౌరీ.. నాగరాజ్.. గవర్దన్.. సంజీవ్ రెడ్డి.. శ్రీను.. సురేష్ పాల్గున్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
గురువారం 25 డిసెంబరు 2025



## జిల్లాలోని అన్ని మున్సిపాలిటిలలో అమృత్ 2.0 పథకము క్రిందు) పనులు త్వరిత గతిన పూర్తి చెయ్యాలి

### యాదాద్రి భువనగిరి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. (వాయిస్ టుడే ప్రతినిధి) :- జిల్లాలోని అన్ని మున్సిపాలిటిలలో అమృత్ 2.0 పథకము క్రింద చేపడుతున్న పనులు త్వరిత గతిన పూర్తి చెయ్యాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..భువనగిరి పురపాలక సంఘం నందు డబుల్ బెడ్ రూమ్ వద్ద ఎలక్ట్రికల్ లైన్ల పనులను త్వరిత గతిన చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద మౌళిక వసతులు కల్పించాలన్నారు. ఆలేరు, చౌటుప్పల్, మోత్కూరు, పోచంపల్లి, యాదగిరిగుట్ట మున్సిపాలిటీలకు మంజూరు అయిన నగరాభివృద్ధి నిధులకు సంబంధించిన మరియు భువనగిరి పురపాలక సంఘమునకు మంజూరు అయిన యు ఐ డి ఎఫ్ నిధులకు సంబంధించిన డిటేయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టు డి పి ఆర్ లు త్వరితగతిన సమర్పించాలని ఆదేశించారు.అన్ని మున్సిపాలిటిలలో రికార్డు రూములు ఏర్పాటు చేయుట, ట్రేడ్లైసెన్సు, కమర్షియల్ ప్రాపర్టీస్ గుర్తించుట, నీటి కుళాయిల కనెక్షన్లు ఆన్లైన్ చేయించే ప్రక్రియ త్వరిత గతిన పూర్తి చెయ్యాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లాలోని మున్సిపాలిటీల కమీషనర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆర్ డబ్ల్యు ఎస్, ప్రాజెక్టు డైరెక్టర్, హౌజింగ్ మరియు డి.ఇ.ఇ. పబ్లిక్ హెల్త్ తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన తార్నాక సిపిఐ సెక్రెటరీ సయ్యద్ గౌస్ అలీ



నాచారం (వాయిస్ టుడే):క్రైస్తవులకు అత్యంత పవిత్రమైన క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తార్నాక మున్సిపల్ డివిజన్ సిపిఐ సెక్రటరీ సయ్యద్ గౌస్ అలీ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏసుక్రీస్తు ప్రపంచానికి చాటిన శాంతి మార్గము ఎంతో అనుసరణీయమైనదని పేర్కొన్నారు. ప్రజలందరూ ప్రశాంతమైన వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి అన్నారు. పండుగలు పర్వదినాల్లో అందరూ సోదర భావాన్ని చాటాలని కోరారు.

## గాంధీలో చిన్నారులకు హియరింగ్ పరికరాల అందజేత

### ప్రాథమిక దశలో సమస్యను గుర్తిస్తే చికిత్స సాధ్యం...

### గాంధీ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ ఎన్.వాణి...



సికింద్రాబాద్, డిసెంబర్ 24 (వాయిస్ టుడే ప్రతినిధి): గాంధీ ఆసుపత్రి ఈఎన్టీ విభాగం లో వినికిడి లోపం ఉన్న చిన్నారులకు ఉచితంగా హియరింగ్ పరికరాల అందజేసారు. ఈ మేరకు బుధవారం మీనాక్షి వెంకట్రామన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తల్లుల కోసం నిర్వహించిన శిక్షణ శిబిరంలో గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ఎన్.వాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఐదుగురు చిన్నారులకు డిజిటల్ వినికిడి యంత్రాలను ఉచితంగా అంద జేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల్లో వినికిడి సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తిస్తే సమర్థవంతమైన వైద్యం అందించవచ్చని తెలిపారు. ఈఎన్టీ విభాగంలో ఇప్పటి వరకు 26 మంది చిన్నారులకు కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సలు నిర్వహించామని, మరో 26 మంది ప్రీ%-%ఇంప్లాంట్ థెరపీ లో ఉన్నారని తెలిపారు. చిన్నారులు, తల్లులకు ఫౌండేషన్ అందిస్తున్న సేవలను ఆమె అభినందించారు. ఈఎన్టీ విభాగం ప్రొఫెసర్, హెచ్వోడీ డాక్టర్ భూపేందర్ సింగ్ రాథోడ్ మాట్లాడుతూ.. కాక్లియర్ ఇంప్లాంట్కు ముందు, తర్వాత కూడా థెరపీ అత్యంత కీలకమని అన్నారు. ఫౌండేషన్ద్వారా నెలకు 25 రోజులపాటు ఇచ్చే స్పీచ్థెరపీ తో అద్భుత ఫలితాలు వస్తున్నాయని తెలిపారు. అనంతరం పలువురు తల్లులు తమ అనుభవాలను పంచుకుంటూ, చికిత్సల అనంతరం పిల్లలు వినడం, వారు మాట్లాడడం తమకు అపార ఆనందం కలిగించిందని చెప్పారు. కార్యక్రమంలో ఆర్ఎంవోలు, గాంధీ ఆసుపత్రి ఈఎన్టీ విభాగం అసిస్టెం ట్ ప్రొఫె సర్లు, మీనాక్షి వెంకట్రామన్ ఫౌండేషన్ ఫౌండర్ ట్రస్టీ సేతురామన్, డైరెక్టర్మురళి నటరాజన్, ఆడియోలాజిస్ట్ లు పాల్గొన్నారు.



## ప్రజ్ఞా స్కూల్ కరస్పాండెంట్ అశోక్ ప్రీతం ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

### పాపిరెడ్డి నగర్ కాలనీ కాంటెస్టడు అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి

కూకట్ పల్లి, డిసెంబర్ 24(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ లోని ప్రజ్ఞా స్కూల్ కరస్పాండెంట్ అశోక్ ప్రీతం ఆధ్వర్యంలో బుధవారం మునికృష్ణ మినీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాపిరెడ్డి నగర్ కాలనీ కాంటెస్టడు అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి వారితో కలిసి కేక్ కట్ చేసి విద్యార్థిని విద్యార్థులందరికీ మినీ క్రిస్మస్ వేడుకలు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరు ఆ దేవుని ఆశీర్వాదంతో విద్యారంగంలో ముందుకు వెళుతూ అందరూ క్షేమంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ సీనియర్ నాయకులు ఏసిరెడ్డి భూపాల్ రెడ్డి, మాయ రాజయ్య, ములుగు కిరణ్, మోజస్, గంగుల రాజిరెడ్డి, మాయ బాల నరసయ్య, రవీందర్ రెడ్డి, సత్యప్రసాద్, వెంకట్రావు, పుల్లారావు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి జిల్లాలో 26న ఎఫ్ ఎస్ఎస్ ఏ ఐ లైసెన్స్ & రిజిస్ట్రేషన్ మేళా

### ఉమ్మడి నల్గొండ జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి. జ్యోతిర్మయి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 24 :- రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆదేశాల మేరకు ఉమ్మడి నల్గొండ జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి. జ్యోతిర్మయి ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీన యాదాద్రి భువనగిరి జిల్లాలో ఎఫ్ ఎస్ఎస్ ఏ ఐ లైసెన్స్ %ు% రిజిస్ట్రేషన్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఆహార పరిరక్షణ (ఫుడ్ సేఫ్టీ) విభాగం అధికారులు తెలిపారు.జిల్లాలోని అన్ని రకాల ఆహార వ్యాపారులు తప్పనిసరిగా ఎఫ్ ఎస్ఎస్ ఏ ఐ లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ పొందేలా అవగాహన కల్పించడంతో పాటు, ఒకే చోట సులభంగా సేవలు అందించడమే ఈ మేళా ముఖ్య ఉద్దేశమని వారు తెలిపారు.ఈ మేళాలో కొత్త ఎఫ్ ఎస్ఎస్ ఏ ఐ రిజిస్ట్రేషన్లు లైసెన్స్ నూతనీకరణ రెన్యువల్

లైసెన్స్ మార్పులు (మోడిఫికేషన్ కిషన్ ) అవసరమైన మార్గదర్శకాలు, సలహాలు అందించనున్నట్లు వెల్లడించారు.హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, రెస్టారెంట్లు, బేకరీలు, కిరాణా దుకాణాలు, మాంసం, చేపల విక్రయ కేంద్రాలు, పాల %ు% పాల ఉత్పత్తుల వ్యాపారులు, ఫుడ్ స్టాల్స్, వీధి ఆహార విక్రేతలు, క్యాటరింగ్ యూనిట్లు తదితర అన్ని రకాల ఆహార వ్యాపారులు ఈ మేళాకు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి. జ్యోతిర్మయి మాట్లాడుతూ, ఎఫ్ ఎస్ఎస్ ఏ ఐ లైసెన్స్ లేకుండా ఆహార వ్యాపారం నిర్వహించడం చట్ట విరుద్ధమని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఆహార వ్యాపారి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, అవసరమైన పత్రాలతో మేళాకు హాజరై తమ లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ పొందాలని ఆమె సూచించారు.

**వ్యాపారులకు ముఖ్య గమనిక:** కొంతమంది దళారులు, కన్సల్టెన్సీలు లేదా ఫుడ్ సేఫ్టీ మిత్ర, వ్యాపారుల వాస్తవ టర్నోవర్ను పరిగణనలోకి తీసుకోకుండా తప్పుగా ఎఫ్ ఎస్-ఎస్ ఏ ఐ రిజిస్ట్రేషన్లు జారీ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఇలాంటి అనధికార మార్గాల్లో పొందిన లైసెన్స్లు లేదా రిజిస్ట్రేషన్లు రద్దు చేయబడతాయని, అవి చెల్లుబాటు కావని స్పష్టం చేశారు.అందువల్ల ప్రతి ఆహార వ్యాపారి స్థానిక ఫుడ్ సేఫ్టీ అధికారిని సంప్రదించి, సరైన పరిశీలన అనంతరం ప్రభుత్వ అధికారిక ఆన్లైన్ విధానంలోనే లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ పొందాలని, మోసపూరిత దళారులను నమ్మవద్దని ఆమె కోరారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఆహార పరిరక్షణ విభాగం అధికారులు విజ్ఞప్తి చేశారు. ఇందులో భాగంగానే గంజ్, కన్యకా పరమేశ్వర గుడి ప్రక్కన, భువనగిరి పట్టణంలో ఉదయం 9.00 గంటల నుండి అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్,

ఉమ్మడి నల్గొండ జిల్లా వి. జ్యోతిర్మయి అందుబాటులో ఉండి తగు సూచనలు ఇవ్వనున్నట్లు వ్యాపారస్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు.



## చిక్కడపల్లిలో డ్రగ్ నెట్వర్క్ గుట్టురట్టు

### నలుగురు అరెస్ట్, రూ.3.12 లక్షల విలువైన మత్తు పదార్థాలు స్వాధీనం

సికింద్రాబాద్, డిసెంబర్ 24,(వాయిస్ టుడే ప్రతినిధి): హైదరాబాద్ సిటీ పోలీసుల హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్ఫోర్స్మెంట్ వింగ్ (ఎచ్ ఎన్ ఈ ) బృందం, చిక్కడపల్లి పోలీసులతో కలిసి నిర్వహించిన సంయుక్త ఆపరేషన్లో ఒక స్థానిక డ్రగ్ పెడ్లర్, ఇద్దరు ఉప-పెడ్లర్లు, ఒక డ్రగ్ వినియోగదారుడిని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 22 గ్రాముల హైడ్రోపోనిక్ గంజా (OG), 5 గ్రాముల ఎండిఎంఎ, 5.57 గ్రాముల ఎక్స్టసీ మాత్రలు, 6 ఎల్ఎస్డీ బ్లాట్స్, నాలుగు మొబైల్ ఫోన్లు, రూ.50 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన మత్తు పదార్థాల మొత్తం విలువ రూ.3,12,980గా పోలీసులు అంచనా వేశారు. పోలీసుల వివరాల ప్రకారం, ప్రధాన నిందితుడు ఉమ్మిడి ఇమాన్యుల్ (25) కొండాపూర్కు చెందినవాడు. డ్రగ్ వినియోగదారుడిగా ప్రారంభమైన అతడు క్రమంగా డ్రగ్ పెడ్లర్గా మారి, నగరవ్యాప్తంగా మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడుతున్నట్లు విచారణలో తేలింది. అతడి లైవ్-ఇన్ భాగస్వామి చోడవరపు సుస్మితా దేవి ఏ లిల్లీ (21) సాఫ్ట్వేర్ ఉద్యోగిగా పనిచేస్తూ, డ్రగ్ విక్రయాల ఆర్థిక లావాదేవీలు నిర్వహించడం ద్వారా ఉప-పెడ్లర్గా వ్యవహరించినట్లు పోలీసులు తెలిపారు. మరో నిందితుడు గొర్ల సాయి కుమార్ (28) డ్రగ్ రవాణాదారుగా పనిచేస్తూ సరఫరా వ్యవస్థలో కీలక పాత్ర పోషించినట్లు వెల్లడించారు. చిక్కడపల్లికి చెందిన తలబట్టుల తారక లక్ష్మీకాంత్ అనే యువకుడిని డ్రగ్ వినియోగదారుడిగా అరెస్ట్ చేశారు.

ప్రధాన నిందితుడు డార్క్ వెబ్ ద్వారా మత్తు పదార్థాలను సేకరించి, క్రిప్టో కరెన్సీ లావాదేవీల ద్వారా చెల్లింపులు చేసినట్లు, కొరియర్ సేవల సహాయంతో డ్రగ్స్ను హైదరాబాద్కు తరలించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఈ ఘటనపై చిక్కడపల్లి పోలీస్ స్టేషన్లో క్రైం నెం.394/2025గా ఎన్డీపీఎస్ చట్టంలోని వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. డ్రగ్ వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తోందని పోలీసులు ఆందోళన వ్యక్తం చేస్తూ, డ్రగ్ సంబంధిత సమాచారాన్ని 8712661601 నంబర్కు తెలియజేయాలని ప్రజలను కోరారు. ప్రజల సహకారంతోనే డ్రగ్రహిత హైదరాబాద్ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ అరెస్టులు హెచ్న్యూ ఇన్స్పెక్టర్ ఎస్. బాలస్వామి, చిక్కడపల్లి ఎస్ఐ పి. అభిలాష్ సహా వారి సిబ్బంది సంయుక్తంగా నిర్వహించారు.

## పెన్షనర్లందరికీ పదవి విరమణ ప్రయోజనాలు వెంటనే చెల్లించాలి

### తెలంగాణ ప్రభుత్వ పెన్షన్ దారుల సంయుక్త కార్యచరణ సమితి చైర్మన్ లక్ష్మయ్య



సికింద్రాబాద్, డిసెంబర్ 24 (వాయిస్ టుడే ప్రతినిధి): రిటైర్అయిన పెన్షనర్లు అందరికీ పదవి విరమణ ప్రయోజనాలు వెంటనే చెల్లించాలనీ తెలంగాణ ప్రభుత్వ పెన్షన్ దారుల సంయుక్త కార్యచరణ సమితి చైర్మన్ లక్ష్మయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం తెలంగాణ ప్రభుత్వ పెన్షన్ దారుల సంయుక్త కార్యచరణ సమితి ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ ధర్మచౌక్ వద్ద నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షలో చైర్మన్ లక్ష్మయ్య, జనరల్ సెక్రెటరీ తులసి సత్యనారాయణ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత 20 నెలలుగా పెన్షనరీ బెనిఫిట్స్ చెల్లించకపోవడంతో, పదవీ విరమణ చేసిన పెన్షనర్లకు వారికి రావలసిన పెన్షనరీ బెనిఫిట్స్ సకాలంలో రాక.. అప్పులు, ఈఎంఐలు కట్టలేక, పిల్లల పెళ్లిళ్లు, చదువులు ఆగిపోయి అవమాన భారంతో కొందరు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు వృద్ధాప్యంలో అనేక రుగ్మతలతో ఆసుపత్రుల పాలై ఖర్చులు భరించలేక రుగ్మతలు వికటించి అసువులు బాస్తున్నారనీ ఆవేదన వెలిబుచ్చారు. ఏప్రిల్ 2024 నుండి దాదాపు 9,000 మంది పైగా రిటైర్ అయ్యారని వారికి చెల్లించాల్సింది ఒక్కొక్కరికి 45 నుంచి 80 లక్షల దాకా ఉంటాయన్నారు ఇవి కాక వివిధ ఏరియర్స్ పెండింగ్ బిల్లులు చెల్లించవలసి ఉందన్నారు. దీనికొరకు ప్రభుత్వం వెంటనే బడ్జెట్ కేటాయించి బెనిఫిట్స్ చెల్లించేందుకు మాత్రమే ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. 2024 ఏప్రిల్ నుండి రిటైర్డ్ అయిన పెన్షనర్లకు మొత్తం బకాయిలు బెనిఫిట్స్ ఒకేసారి చెల్లించి మరిన్ని పెన్షనర్ మరణాలు జరగకుండా ఆపాలని, అనారోగ్యంతో ఆసుపత్రుల పాలైన వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ దీక్షలో జేఏసీ సలహాదారులు డి. సుధాకర్, టి సుధాకర్ రావు, ఫైనాన్షియల్ సెక్రెటరీ బి ఎన్ వివి కృష్ణ ప్రసాద్ చైర్మన్ భరత్ రెడ్డి రాజేంద్ర బాబు, సెక్రటరీ జనరల్ నరసరాజు, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# విజయం సాధించిన సర్పంచుల విజయోత్సవ సభ

### ఆత్మీయ సన్మాన సభలో పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో (వాయిస్ టుడే ప్రతినిధి) :- యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో ఆత్మీయ సన్మాన సభ ఏర్పాటు చేశారు.ఆలేరు నియోజకవర్గంలో గెలిచిన సర్పంచ్ లకు, ఉపసర్పంచ్ లకు సన్మాన సభ ఏర్పాటు చేసి మెమోటో,లక్ష్మీ నరసింహ స్వామి వారి కండువా లడ్డు ప్రసాదం అందజేశారు. సర్పంచులు, ఉపసర్పంచులకు ఆత్మీయ సన్మాన సభను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభకు తెలంగాణ రాష్ట్ర, ఎస్సి ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖ, జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ గారు,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ,ముఖ్యఅతిథిలుగా హాజరైయ్యారు..ముందుగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆ తర్వాత మంత్రి అడ్లూటి,ఎంపీ చామల చేతుల మీదుగా సర్పంచులకు ఘన సన్మానం చేశారు. యాదగిరిగుట్ట పట్టణంలోని గోశాల వద్ద నుండి సుమారు 2000 మందితో భారీ ర్యాలీ నిర్వహించి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఫంక్షన్ హాల్లో ఆత్మీయ సన్మాన సభలో పాల్గొన్నారు. ఆలేరు నియోజకవర్గంలోని సర్పంచులు ఉపసర్పంచులు వార్డు సభ్యులు, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల విశ్వాసంతో ఎన్నికైన సర్పంచ్లందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొంటూ, గ్రామ స్థాయి పాలన బలపడితేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి అందేలా సర్పంచ్లు బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా విద్య, వైద్యం, తాగునీరు, పారిశుధ్యం, రహదారులు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కేటాయిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుంటూ, పారదర్శక పాలనతో ప్రజల విశ్వాసాన్ని మరింత బలపర్చాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని స్పష్టం చేశారు.

అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం పట్ల ఎప్పుడూ నిబద్ధతతో పనిచేస్తుందని, ప్రజల అవసరాలను తెలుసుకొని వాటికి పరిష్కారాలు చూపడమే పార్టీ విధానమని తెలిపారు.

# జీవో 252 సవరణకు పట్టుపడుతున్న జర్నలిస్టు సంఘాలు.. ఐక్య కార్యాచరణకు రంగం సిద్ధం

**:- ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే), తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం టిజేఎస్ఎస్) ప్రతినిధులు మామిడి సోమయ్య,**

**-27న రౌండ్ టేబుల్ సమావేశం**

**-జర్నలిస్టు సంఘాల అత్యవసర భేటీలో కీలక నిర్ణయాలు**



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- రాష్ట్ర ప్రభుత్వం మీడియా అక్రెడిటేషన్ రూల్స్ ఖరారు చేస్తూ జారీ చేసిన జీవో 252 పై పలు జర్నలిస్టు సంఘాలు బుధవారం హైదరాబాద్ లో అత్యవసర సమావేశమయ్యాయి. అటు జర్నలిస్టులకు,ఇటు ప్రభుత్వానికి మధ్య వారధిలా వ్యవహరించి, తప్పుల తడకగా ఉన్న 252 జీవో సవరణకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఆ సంఘాలు నిర్ణయించాయి. ఈ సమావేశంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్), అఖిల భారత వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (ఏడబ్ల్యూజేఏ), ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే), తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం (టిజేఎస్ఎస్) ప్రతినిధులు మామిడి సోమయ్య, కే.కోటేశ్వర రావు,పులిపలుపుల ఆనందం,అనంచిన్ని వెంకటేశ్వరరావు, సీనియర్ జర్నలిస్టు వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలను వారు మీడియాకు వెల్లడించారు. ఈ నెల 27న హైదరాబాద్ లో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయాలని, అందులో అన్ని జర్నలిస్టు సంఘాల ప్రతినిధులను కలుపుకొని ముందుకు సాగాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రభుత్వం ఇక నుంచి రెండు రకాలైన కార్డులిస్తామని నిర్ణయం తీసుకోని జర్నలిస్టులను అయోమయానికి గురిచేస్తోందని, ఈ అక్రెడిటేషన్ కార్డు, మీడియా కార్డుల వల్ల వనగూరే ప్రయోజనాలను స్పష్టంగా పేర్కొనలేదని వారు తెలిపారు. అక్రెడిటేషన్ కార్డు ప్రభుత్వ సమాచారాన్ని సేకరించేందుకు రిపోర్టర్లకు గుర్తింపుగా మాత్రమే ఉపయోగపడుతుందని, అయితే డెస్క్ జర్నలిస్టులు మీడియా కార్డును కేవలం సంక్షేమ పథకాలకు మాత్రమే వాడుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొనటం ఏమిటని, ఈ నిబంధన సరికాదని అన్నారు. తొలిసారిగా డిజిటల్ న్యూస్ మీడియాకు అక్రెడిటేషన్ కార్డులివ్వనున్నారు. అది కూడా వెబ్సైట్లకు మాత్రమేనని స్పష్టం చేశారు. ఈ కొత్త నిబంధనలతో అక్రెడిటేషన్ కార్డులకు భారీగా కోతపడుతుందని వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో 23 వేల అక్రెడిటేషన్ కార్డులివ్వగా, కొత్త జీవోతో అవి 10 వేలకు పైగా కార్డులకు కోత పడే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కార్డు పోతే డూప్లికేట్ కార్డు తీసుకోవడానికి రూ.250 ఫీజు విధించారు. పైగా కార్డు కోల్పోతే పోలీసు ఎఫ్ఐఆర్ తప్పనిసరి చేయటం కూడా సరికాదని వారు పేర్కొన్నారు. గతంలో నియోజకవర్గ స్థాయిలో రిపోర్టర్లకు ఒక కార్డు ఉండేది. ఇప్పుడు అది రద్దు చేశారని, స్టేట్, జిల్లా, మండలస్థాయిలో మాత్రమే కార్డులిస్తారని, దీనిపై ప్రభుత్వంతో చర్చించాలని వారు తెలిపారు.గతంలో జనరల్, స్పోర్ట్స్, కల్చరల్, ఫిల్మ్, కార్టూనిస్టులకు ప్రత్యేక కోటా ఉండేదని, ఇప్పుడీ కోటాను రద్దుచేసి, ఫ్రీలాన్స్ కోటాలో… అదీ కార్టూనిస్టులకే పరిమితం చేశారని, దీనిపై ప్రభుత్వం పునరాలోచించాలని వారు కోరారు.రాష్ట్రస్థాయి అక్రెడిటేషన్ కు డిగ్రీ విద్యార్హత లేదా ఐదేండ్ల అనుభవం ఉండాలని, జిల్లా, మండలస్థాయి రిపోర్టర్లకు ఇంటర్మీడియట్ విద్యార్హత తప్పనిసరి చేశారని, కానీ వీరి అనుభవాన్ని పరిగణనలోకి తీసుకోలేదని అన్నారు. గతంలో ఆటో డ్రైవర్లకు, సర్పంచ్ లకు, పార్టీ కార్యకర్తలకు ఇచ్చే విధానాలకు ప్రభుత్వం స్వస్తి పలకాలని వారు కోరారు. ఇది వరకు పట్టణ ప్రాంతాలు, మండలాల్లో 50 వేల జనాభాకు ఒక అక్రెడిటేషన్ కార్డు చొప్పున ఇచ్చేవారు. కానీ ఇప్పుడు మండలానికి ఒక కార్డు మాత్రమే ఇస్తారని ఆ జీవోలో పేర్కొనటం సరికాదని అన్నారు.

కేబుల్ చానళ్లకు జిల్లా స్థాయిలో ఇచ్చే కార్డులను రద్దు చేశారు. ఇది వరకు జిల్లా స్థాయిలో కార్డులు ఇచ్చేవారని, ఈ కార్డులతో ఎలాంటి ప్రత్యేక హోదా ఉండదని, కేవలం జర్నలిజం కోసం మాత్రమే వాడాలని, విజిటింగ్ కార్డులు, లెటర్ హెడ్స్ పై' అక్రెడిటేటెడ్ టు ది గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ' అన్న పదాలు వాడరాదని, ముద్రించరాదని పేర్కొనటం సరికాదని వారన్నారు. ఈ జీవో ద్వారా చిన్న పత్రికలను చిదిమేస్తుందని, మూలిగే నక్క మీద తాటి కాయ అన్న చందంగా చిన్న పత్రికలపై కక్షసాధింపు ధోరణిగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో కఠినమైన నిబంధనలతో అక్రెడిటేషన్ రూల్స్ ఫ్రేం చేశారని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి, ఈ జీవోను సవరిచాంచాలని వారు కోరారు. ఈ నెల 27 తలపెట్టిన రౌండ్ టేబుల్ సమావేశంలో పలు జర్నలిస్టు సంఘాలు పాల్గొంటాయని ,ఇందులో జీవో 252పై చర్చించి కార్యాచరణను రూపొందిస్తామని, అవసరమైతే జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేస్తామని అన్నారు.

## ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళికి అనుసరణీయం

**టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్**



కూకట్ పల్లి, డిసెంబర్ 24(,వాయిస్ టుడే): ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళికి బోధనలు శాంతికి సహనానికి చిహ్నాలని యావత్ అనుసరణీయమని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోధనలు శాంతికి సహనానికి చిహ్నాలని యావత్ ప్రపంచ ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళికి అనుసరణీయమని మానవాళి ఆచరించ దగ్గ విషయమని, కెపిహెచ్బి కాలనీ కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మరియు మూసాపేట జనతా నగర్ లోని న్యూ అపోలిస్టిక్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు మంగళవారం రాత్రి ఘనంగా జరిగాయి. మంగళవారం రాత్రి కెపిహెచ్బి బస్ స్టాప్ లో నిర్వహించిన 16వ క్రిస్మస్ సంబరాలకు ముఖ్య అతిథులుగా ఆయన తో పాటు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాజేష్ శంకర్ గౌడ్, గ్రంధాలయం చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ ల అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్, కృష్ణ రాజ్ పుత్, పాస్టర్ జర్జ్ హెర్బట్, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే సంజీవ్ రావు, మేకల మైఖేల్, యేసు రాజు, గొట్టిముక్కల వెంకట్, పొన్నం రజిత, యూత్ అధ్యక్షులు సలీం,డేవిడ్ అబ్బాస్ సంజయ్ నారాయణ డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాళ్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, క్రిస్టియన్ సోదర, సోదరీమణులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గిరిజనాభివృద్ధికి డాక్టర్ వి.ఎన్.వి.కే. శాస్త్రి సేవలు మరువలేనివి

**వారి స్ఫూర్తితో ఆదివాసీల అభ్యున్నతికి కృషి చేయాలి...**

**దివ్య దేవరాజన్ ఐఏఎస్...**



సికింద్రాబాద్, డిసెంబర్ 24, (వాయిస్ టుడే ప్రతినిధి): గిరిజన ప్రజల సమగ్రాభివృద్ధికి డాక్టర్ వి.ఎన్.వి.కే. శాస్త్రి జీవితాంతం అంకితభావంతో కృషి చేశారని, ఆదివాసీ సమాజంపై ఆయన చేసిన పరిశోధనలు, సేవలు అమూల్యమని రాష్ట్ర ప్రజావాణి నోడల్ అధికారి, సెర్ఫ్ (SERF) సీఈఓ దివ్య దేవరాజన్ ఐఏఎస్ అన్నారు. ఆయన మరణం ఆదివాసీ సమాజానికే కాదు, తెలంగాణ సమాజానికి తీరని లోటు అని ఆమె పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్ అధ్యక్షతన తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (TAGS) ఆధ్వర్యంలో నిర్వహించిన ఆదివాసీ పరిశోధకుడు, రచయిత, విశ్రాంత రాష్ట్ర గిరిజన సంక్షేమ అధికారి డాక్టర్ వి.ఎన్.వి.కే. శాస్త్రి సంస్మరణ సభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా దివ్య దేవరాజన్ ఐఏఎస్ మాట్లాడుతూ, “2017లో నేను ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించినప్పుడు ఆదివాసీల జీవన విధానం, సమస్యలపై పరిమిత అవగాహన మాత్రమే ఉండేదనీ, అలాంటి సమయంలో శాస్త్రి నాకు ఆదివాసీ సమాజం, వారి సంస్కృతి, సమస్యలపై లోతైన సమాచారం అందించారన్నారు. గిరిజనులపై పరిశోధన చేసిన వారు దేశవ్యాప్తంగా చాలా కొద్దిమంది మాత్రమేనన్నారు. అటువంటి అరుదైన పరిశోధకుల్లో శాస్త్రి ఒకరు” అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్%–%తెలంగాణ ప్రాంతాల్లో గిరిజన సంస్కృతి పరిశోధన కేంద్రం డైరెక్టర్‌గా సేవలందించిన శాస్త్రి, అనేక మారుమూల ఆదివాసీ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి వారి జీవన విధానం, ఆచారాలు, సంస్కృతిపై లోతైన అధ్యయనం చేశారని గుర్తు చేశారు. ఆ పరిశోధనలన్నింటిని పుస్తకరూపంలో వెలువరించడం ద్వారా నేటి తరానికి మార్గదర్శకంగా నిలిచారని అన్నారు.

“గుస్సాడీ వంటి గిరిజన నృత్యాలు, పండుగలు ప్రపంచానికి ఆదివాసీ సంస్కృతి గొప్పతనాన్ని చాటుతాయి. కానీ నేటి తరానికి గిరిజన తెగలపై పూర్తి అవగాహన లేదు. చెంచు, కొండారెడ్డి, కోలాం, తోటి, గోండు వంటి తెగల సంస్కృతి గురించి విద్యార్థులకు తెలియజేయాల్సిన అవసరం ఉంది. అందుకోసం శాస్త్రి రాసిన పుస్తకాలు చదవాలి, పిల్లలకు పరిచయం చేయాలి” అని ఆమె సూచించారు.

చివరి క్షణాల వరకు ఆదివాసీలపై పరిశోధన కొనసాగించిన శాస్త్రి ప్రశాంత స్వభావంతో, అడిగిన ప్రతి ప్రశ్నకు ఓర్పుతో సమాధానం ఇచ్చేవారని ఆమె గుర్తు చేసుకున్నారు. నాగోప జాతర వంటి ఆదివాసీ సంప్రదాయాలపై ఆయన అందించిన సమాచారం అమూల్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారి రవికుమార్, లంక రాఘవులు, కోట శ్రీనివాస్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం. శోభన్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష%–%కార్యదర్శులు జి. నాగయ్య, ఆర్. వెంకట్ రాములు, తెలంగాణ గిరిజన సంఘం అధ్యక్ష%–%కార్యదర్శులు ఎం. ధర్మానాయక్, ఆర్. శ్రీరాం నాయక్, సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు, రాష్ట్ర కార్యదర్శి జే. వెంకటేష్, నవ తెలంగాణ పబ్లిషింగ్ హౌస్ ఎడిటర్ ఆనంద్ చారి, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోటా రమేష్, వృత్తి సంఘాల నాయకులు పైళ్ల ఆశయ్య, శాస్త్రి గారి కుమారులు అరుణ్ కశ్యప్, తెలంగాణ సాహితీ నాయకులు మహేష్ దుర్గే, నాయకులు నేలపల్లి అశోక్, దుగ్గి చిరంజీవి, ఆత్రం తనుష్, ఉయ్క విష్ణు, తొడసం శంభు తదితరులు పాల్గొన్నారు.



## ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయం

**పటాన్చెరు నియోజకవర్గ వ్యాప్తంగా 350 చర్చిలకు క్రిస్మస్ కేకులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జీఎంఆర్**

పటాన్ చెరు: ఏసుక్రీస్తు బోధనలు సదా ఆచరణీయమని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని బుధవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో.. నియోజకవర్గ పరిధిలోని 350 చర్చిలకు సొంత నిధులతో కేకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్ద కాలంగా క్రిస్మస్ పర్వదినం పరిష్కరించుకొని నియోజకవర్గ పరిధిలోని ప్రతి చర్చికి కేకును పంపించి శుభాకాంక్షలు తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. శాంతికి, ప్రేమకు క్రిస్మస్ పండుగ ప్రతీక అని అన్నారు. సొంత నిధులతో నూతన చర్చిల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందించడంతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో క్రిస్టియన్లకు తగు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంకటేష్, పాస్టర్లు అబ్రహం, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## బైండోవర్ ను ఉల్లంఘించిన రౌడీషీటర్ అరెస్ట్.. జైలుకు తరలించిన బాలానగర్ డీసీపీ

**కఠిన చర్యలు కొనసాగుతాయని డీసీపీ హెచ్చరిక**
**అభినందించిన సైబరాబాద్ సీపీ**




కూకట్‌పల్లి: డిసెంబర్ 24(వాయిస్ టుడే) బైండోవర్ షరతులను ఉల్లంఘించిన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పేరుమోసిన రౌడీషీటర్ తెల్పిటియా అర్జున్ సింగ్ అలియాస్ జోగి (24)ను స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ కమ్ డీసీపీ బాలానగర్ సురేష్ కుమార్ రిమాండ్‌కు తరలించాలని ఆదేశించారు. రౌడీషీటర్లపై ఉక్కుపాదం మోపుతున్న బాలానగర్ డీసీపీ చర్యలను సైబరాబాద్ సీపీ అవినాష్ మొహంతి అభినందించారు. బాలానగర్ పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం... బాలానగర్‌లోని సిక్కు బస్తీ నివాసి, ఫ్యాబ్రికేషన్ వర్కర్ అయిన అర్జున్ సింగ్‌పై పలు నేరారోపణలు ఉన్నాయి. అతని నేర చరిత్రను దృష్టిలో ఉంచుకుని, భవిష్యత్తులో నేరాలకు పాల్పడకుండా ఉండేందుకు గాను, ఈ ఏడాది జూలై 7, 2025న ఒక సంవత్సరం కాలానికి %వీజ చీశీ%. 42/2025 ప్రకారం అతనికి బైండోవర్ విధించారు.

అయితే, బైండోవర్ అమలులోకి వచ్చిన రోజునే అర్జున్ సింగ్ మళ్లీ నేర కార్యకలాపాలలో పాల్గొన్నట్లు ఆరోపణలు వచ్చాయి. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్యా ప్రయత్నం (%ూవఎజ్ీ శీ వీబతీఎవతీ%) కేసులో ఇతడు ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. ఈ చర్య అతని బాండ్ షరతులను తీవ్రంగా ఉల్లంఘించినట్లుగా పరిగణించిన బాలానగర్ పోలీసులు, స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ కమ్ డీసీపీ సురేష్ కుమార్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. ఉల్లంఘన తీవ్రత దృష్ట్యా, స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ బుధవారం, డిసెంబర్ 24, 2025న సంచలన నిర్ణయం తీసుకున్నారు. అర్జున్ సింగ్‌ను మిగిలిన బాండ్‌ఓవర్ కాలం అంటే జూలై 6, 2026 వరకు రిమాండ్‌కు తరలించాలని ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కఠిన చర్యలపై సైబరాబాద్ సీపీ అవినాష్ మొహంతి, డీసీపీ సురేష్ కుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ మాట్లాడుతూ, “రౌడీషీటర్లపై కఠిన చర్యలు కొనసాగుతాయన్నారు. బాండ్‌ఓవర్ అయిన నేరస్థులు ఎవరైనా షరతులను ఉల్లంఘిస్తే, మిగిలిన కాలానికి తప్పనిసరిగా జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుంది. ప్రజల భద్రతకు విఘాతం కలిగించే వారి పట్ల ఉదారత చూపించబడదు” అని గట్టిగా హెచ్చరించారు.



## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

నాచారం (వాయిస్ టుడే): మెల్బోర్న్లోని భారతీయ తెలుగు క్రైస్తవుల ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. షీబా, జాయ్ జోషి, సుమంత్, పీటర్ రావెల్లా, సునీల్ మీసాల, ఇమ్మానుయేల్ల నేతృత్వంలో ఆస్ట్రేలియాలోని మెల్బోర్న్ నగరంలో నివసిస్తున్న తెలుగు క్రైస్తవులంతా స్థానికంగా ఉన్న హల్సాసింగ్ చర్చ్లో చేరి కేక్కట్ చేసి క్రిస్టమస్ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా యేసు క్రీస్తు జనన ఘట్టాన్ని ప్రతిబింబించే నాటికల ప్రదర్శన, ప్రత్యేక క్రిస్మస్ గీతాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. యేసు క్రీస్తు ప్రేమ, రక్షణ సందేశాన్ని ప్రకటించారు. ప్రవాస భారతీయుల మధ్య ఉన్న విశ్వాస బంధాలను చాటి చెప్పారు. ఆధ్యాత్మిక ఐఖ్యతను బలోపేతం చేయడంతో పాటు సాంస్కృతిక విలువలను కాపాడుతున్నామనీ నిర్వాహకులు పేర్కొన్నారు. భారతదేశంలోని ప్రజలందరికి, సీఎం రేవంత్రెడ్డి, మంత్రి అజారుద్దీన్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ దీపక్ జాన్ తదితరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో మెల్బోర్న్లోని నలుమూలల నుంచి తెలుగు క్రైస్తవ కుటుంభాలు పాల్గొన్నాయి.





## తెలంగాణ వ్యాప్తంగా సైబర్ సెక్యూరిటీ కోర్సులకు ఆన్‌లైన్ దరఖాస్తుల ఆహ్వానం

హైదరాబాద్,డిసెంబర్ 24: భారతదేశం మరియు విదేశాలలో పెరుగుతున్న డిమాండ్‌ను ఎదుర్కొంటున్న సైబర్ సెక్యూరిటీ మరియు ఎథికల్ హ్యాకింగ్ కోర్సులలో ఆన్‌లైన్ శిక్షణ కోసం నేషనల్ అకాడమీ ఆఫ్ సైబర్ సెక్యూరిటీ (NACS) తెలంగాణ వ్యాప్తంగా అర్హులైన అభ్యర్థుల నుండి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానించింది.

ఇంటర్మీడియట్, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేట్, పాలిటెక్నిక్ డిప్లొమా మరియు ఇంజనీరింగ్ ప్రోగ్రామ్‌లలో ఉత్తీర్ణులైన లేదా చదువుతున్న అభ్యర్థులకు ఈ కోర్సులు తెరిచి ఉన్నాయి. సాఫ్ట్‌వేర్, ఐటీ, బ్యాంకింగ్, ఫైనాన్స్, హెల్త్‌కేర్, డిఫెన్స్, పోలీస్ డిపార్ట్‌మెంట్, రిటైల్, ఈ–కామర్స్ మరియు విద్య వంటి రంగాల నుండి పనిచేసే నిపుణులు కూడా దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.

NACS సైబర్ సెక్యూరిటీ ఆఫీసర్, డిప్లొమా ఇన్ సైబర్ సెక్యూరిటీ & ఎథికల్ హ్యాకింగ్, పీజీ డిప్లొమా ఇన్ సైబర్ సెక్యూరిటీ & ఎథికల్ హ్యాకింగ్ మరియు మాస్టర్ ప్రోగ్రామ్ ఇన్ సైబర్ సెక్యూరిటీ & ఎథికల్ హ్యాకింగ్ వంటి కోర్సులను అందిస్తోంది. శిక్షణ వ్యవధి ఐదు నుండి పది నెలల వరకు ఉంటుంది. అకాడమీ ప్రకారం, కోర్సులను విజయవంతంగా పూర్తి చేసిన అభ్యర్థులకు కేంద్ర ప్రభుత్వ మద్దతు ఉన్న సంస్థ కింద సర్టిఫికెట్లు ప్రదానం చేయబడతాయి. శిక్షణ పొందిన అభ్యర్థులకు భారతదేశం మరియు విదేశాలలో సైబర్ సెక్యూరిటీ ఆఫీసర్, ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఆఫీసర్, ఇన్ఫర్మేషన్ అనలిస్ట్, పెనెట్రేషన్ టెస్టర్, సెక్యూరిటీ ఆర్కిటెక్ట్, ఐటీ సెక్యూరిటీ ఇంజనీర్, సెక్యూరిటీ సిస్టమ్స్ అడ్మినిస్ట్రేటర్ మరియు ట్రైనర్ వంటి వివిధ రంగాలలో విస్తృత ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. ఆసక్తిగల అభ్యర్థులు మరిన్ని వివరాల కోసం www.nacsindia.org వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు లేదా 7893141797 నంబర్‌ను సంప్రదించవచ్చు. నేషనల్ అకాడమీ ఆఫ్ సైబర్ సెక్యూరిటీ డైరెక్టర్ విమల రెడ్డి మాట్లాడుతూ.. యువత మరియు పని చేసే నిపుణులను పరిశ్రమకు సంబంధించిన సైబర్ భద్రతా నైపుణ్యాలతో సన్నద్ధం చేయడమే ఈ చొరవ లక్ష్యం అని అన్నారు.



## న్యూ లక్ష్మీపురం అభివృద్ధికి సమిష్టి కృషి సర్పంచ్ సలీమున్నిసా బేగం

**తహసీల్దార్ సునీతా ఎలిజబెత్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్, ఉప సర్పంచ్**

**గ్రామంలో పారిశుధ్య పనులు, విద్యా సంస్థల,నర్సరీ పరిశీలన**

ముదిగొండ మండలం డిసెంబర్ 24 వాయిస్ టుడే: ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామ నూతన పాలకవర్గం అభివృద్ధి దిశగా ముందడుగు వేసింది. బుధవారం గ్రామ నూతన సర్పంచ్ సలీమున్నిసా బేగం, ఉప సర్పంచ్ పెద్దపొంగు రమాదేవిలు ముదిగొండ మండల తహసీల్దార్ సునీతా ఎలిజబెత్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌ను శాలువాతో సత్కరించి పూలబొకేను అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సునీతా ఎలిజబెత్ మాట్లాడుతూ, గ్రామస్తులు ఇచ్చిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని, అధికారుల సమన్వయంతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని కోరారు.

**క్షేత్రస్థాయి పర్యటన**

అనంతరం సర్పంచ్ సలీమున్నిసా బేగం గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. హరితహారం నర్సరీని సందర్శించి మొక్కల పెంపకంపై వివరాలు తెలుసుకున్నారు. అలాగే కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, విద్యుత్ సబ్ స్టేషన్లను పరిశీలించి అక్కడి వసతులపై అధికారులతో చర్చించారు అనంతరం కోరట్ల వెంకట్ కుటుంబాన్ని పరామర్శించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా ఉండేందుకు పంచాయతీ సిబ్బందితో కలిసి గ్రామంలోని మురుగు కాలువలను (సైడ్ డ్రైన్లు) స్వయంగా పర్యవేక్షించి శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలో తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక వసతులకు తొలి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ గ్రామాభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు బంక మల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు గౌడ్, పార్టీ నాయకులు ఖాసీం బాబు, నానబాల కిరణ్ బాబు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విజయవంతంగా ముగిసిన సాంస్కృతిక ఉత్సవం

**గీతంలో ఆర్ట్ స్కేప్–25 పేరిట మూడు రోజుల వేడుకలు**

**ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు**



పటాన్ చెరు: హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్)లోని లలిత, ప్రదర్శన కళల విభాగం ఆధ్వర్యంలో నృత్యం, సంగీతం, దృశ్య కళలను వేడుకగా జరుపుకునే మూడు రోజుల సాంస్కృతిక ఉత్సవం 'ఆర్ట్ స్కేప్–25'ను విజయవంతంగా నిర్వహించారు. జీఎస్ హెచ్ఎస్ డైరెక్టర్ డాక్టర్ శామ్యూల్ తరు, లలిత, ప్రదర్శన కళల విభాగాధిపతి డాక్టర్ లలిత సింధూరిల సమక్షంలో ఈ ఉత్సవాన్ని గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు ప్రారంభించారు.

మొదటి రోజు విద్వాన్ డి.శ్రీనివాస్ 'డివైన్ స్ట్రింగ్స్' పేరిట నిర్వహించిన వీణా కచేరీ మంత్రముగ్ధులను చేసి, శుభారంభాన్ని అందించింది. ముత్తుస్వామి దీక్షితార్ స్వరపరిచిన 'మహాగణపతిం' కీర్తనతో ప్రారంభమై, ఒక శుభప్రదమైన, ఉత్తేజకరమైన వాతావరణాన్ని నెలకొల్పింది. దీని తరువాత త్యాగరాజ ప్రసిద్ధ కీర్తనలైన 'బ్రోవభారమా', 'నగుమోము'లను ఆలపించారు. ఇవి ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కచేరీకి వయోలిన్ పై దినకర్, మృదంగంపై రామకృష్ణ, ఘటంపై చంద్రకాంత్ సహకారం అందించి, ఈ ప్రదర్శనకు మరింత వన్నె తెచ్చారు.

రెండవ రోజు, విద్వాన్ ఆనందు మురళి కర్ణాటక గాత్ర కచేరీతో ప్రారంభమైంది. ఆయన గంభీర నటరాగంలో డాక్టర్ ఎం.బాలమురళీకృష్ణ స్వరపరిచిన పదవర్ణంతో కచేరీని ప్రారంభించారు. వివిధ వాగ్గేయకారుల కూర్పులను ప్రదర్శిస్తూ, ఆయన శైలీపరమైన బహుముఖ ప్రజ్ఞను, సంగీత గాంభీర్యాన్ని ప్రదర్శించారు. సదాబహార్ 'హరివరాసనం'తో ముగిసి, శాశ్వత ముద్ర వేసింది. మృదంగంపై విద్వాన్ టి.పి.బాలసుబ్రహ్మణ్యన్, వయోలిన్ పై విద్వాన్ కౌండిన్య ఆయనకు సహకరించారు. దీని తరువాత, విద్వాన్ అంజు అరవింద్ అందించిన మనోహరమైన భరతనాట్య ప్రదర్శన జరిగింది. ఆమె ప్రధాన అంశంగా 'నవరసమోహన'ను, ఆ తరువాత 'శ్రీరామచంద్ర కృపాలు' భజనను ప్రదర్శించారు. ఆమె భావప్రకటనతో కూడిన అభినయం, లయబద్ధమైన నైపుణ్యం ఎంతగానో ప్రశంసలందుకున్నాయి. ఈ ప్రదర్శన పూర్వి రాగంలో తిల్లనాతో ముగిసి, ప్రేక్షకుల కరతాళ ధ్వనులు అందుకుంది. చివరి రోజు, దర్భా సోదరీమణులు– విద్వాన్ హరిణి, విద్వాన్ మృదురవళి అందించిన హృద్యమైన నేపథ్య గాత్ర ప్రదర్శనతో ప్రారంభమైంది. వారి ప్రదర్శన స్పష్టత, సౌందర్యాత్మక ఆకర్షణతో విభిన్న సంగీత ప్రక్రియలను ఆవిష్కరించింది. వారితో పాటు తబలాపై విద్వత్ సాయి కిరణ్, వేణువు–కీబోర్డుపై విద్వత్ సాయి రాఘవ సహకారం అందించారు. విద్వత్ పి.బి.వైష్ణవి ఉత్సాహభరితమైన కూచిపూడి కచేరీతో ఆర్ట్ స్కేప్–25 ముగిసింది. ఆమె తిరుప్పావైని ప్రార్థనా రచనగా ప్రారంభించి, తరంగం ప్రధాన అంశంగా వ్యక్తీకరణతో కథ చెప్పడం ప్రేక్షకులను ఆకర్షించింది. కళాత్మక నైపుణ్యం, ఉత్సాహభరితమైన వేడుకగా ఆర్ట్ స్కేప్–25 నిలిచింది. విద్యార్థులలో సాంస్కృతిక వారసత్వం, సృజనాత్మక వ్యక్తీకరణను ప్రోత్సహించడంలో గీతం యొక్క నిబద్ధతను చాటిచెప్పింది.



## ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశా మహోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్‌బీ ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ డిసెంబర్ 24: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామం లో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ వేడుక లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.కొత్త ఇళ్లలో అడుగు పెడుతున్న కుటుంబాలకు నూతన వస్త్రాలు అందజేస్తూ, ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల వల్ల ప్రజల జీవితాల్లో వెలుగులు పూస్తున్నాయని,ప్రతి కుటుంబం సంతోషంగా, సురక్షితంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.



## అగ్ని మాపక ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్త

వేములవాడ వాయిస్ టుడే న్యూస్‌బీ రాజన్న సిరిసిల్ల జిల్లాబీ డిసెంబర్ 24 :రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం లడ్డు తయారీ విభాగంలో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై వేములవాడ అగ్నిమాపక శాఖ సీఐ అనిల్ కుమార్ బుధవారం రోజున అవగాహన కల్పించారు.అగ్ని ప్రమాదం జరిగిన సమయం లో భయాందోళనలకు లోను కాకుండా సమయోచితం గా తగిన జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాల ను నివారిం చవచ్చని ఆయన వివరించారు. ఈ అవగాహన కార్యక్రమం ఆలయ ఈఓ రమాదేవి ఆధ్వర్యం లో నిర్వహించారు. అగ్ని మాపక సిబ్బంది, దేవాలయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ది. రాయినగర్ కో.ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ 75వ.. ప్లాటినమ్ జూబ్లీ ఉత్సవాలు



గన్నవరం. 75వ ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు,సొసైటీ స్థాపించి 75 సంవత్సరాలు నిండిన సందర్భంగా సంఘం 28 12 2025 ఆదివారం ఉదయం 10 గంటలకు టి జి వి ఎస్ గన్నవరం ఎంప్లాయిస్ కౌన్సిలర్ అసోసియేషన్ హాల్ రాయ్ నగర్ కల్యాణ మండపం నందు జరుగుతాయని మీడియా సమావేశంలో మాట్లాడుతూ బి అధ్యక్షులు పెద్ద వెంకటరత్నం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సొసైటీ స్థాపన దాని పురోభివృద్ధికి విశేష కృషి చేసిన డాక్టర్ సి ఎల్ రాయుడు, కె పెద్ద వెంకట రాయుడు గార్ల విగ్రహాల ఆవిష్కరణ అనంతరం సభ నిర్వహిస్తారని,అన్నారు. ఉపాధ్యక్షులు కంభంపాటి వెంకటేశ్వరరావు, కార్యదర్శి మన్నే సుందరరావు, సొసైటీ పాలకవర్గ సభ్యులు కాట్రగడ్డ రామచంద్ర జోషి,పెద్దు శివరామకృష్ణ, పెద్దు శ్రీకాంత్, మన్నే సత్యనారాయణ, చౌదరి. తెలిపారు. ఈ సభకు గౌరవ శాసనసభ్యులు పలువురు పాల్గొంటారని, సిపిఐ కృష్ణాజిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు, సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వెలగా నరసింహారావు, స్థానిక గ్రామపంచాయతీ సర్పంచ్ పాలడుగు వెంకట రామ వరప్రసాద్ నాని, విశాఖ కో ఆపరేటివ్ బ్యాంక్ వైస్ చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు, విశాలాంధ్ర పబ్లిక్ హౌస్ ఎడిటర్ గడ్డం కోటేశ్వరరావు, టీజీవిఎస్ గన్నవరం ఎంప్లాయిస్ కల్చరర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎలినేని శ్రీనివాసరావు, తదితరులు పాల్గొంటారని తెలిపారు.



## సెయింట్ జాన్స్ పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

రామకృష్ణాపూర్, డిసెంబర్ 25 వాయిస్ టుడే: రామకృష్ణాపూర్ పట్టణంలోని సెయింట్ జాన్స్ హైస్కూల్‌లో బుధవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడింది. విద్యార్థులు క్రిస్మస్ తాత, గొల్లలు, ముగ్గురు జ్ఞానుల వేషధారణలో అలరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ పొన్నాల వినయ్ క్రిస్మస్ సందేశాన్ని అందించారు. ఈ వేడుకల్లో ప్రిన్సిపల్ సుమన్‌తో పాటు ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ అన్ని కాలాలకు అనుకూలం

**మెరుగైన దిగుబడి.. అధిక ఆదాయం**

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్.**

**బోయినపల్లిలో ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కార్యక్రమం**

**సాగు ముందుకు వచ్చిన రైతులు.**



రాజన్న సిరిసిల్ల జిల్లాబీ డిసెంబర్ 24: రాజన్న సిరిసిల్ల జిల్లా లో ఆయిల్ పామ్ సాగు అన్ని కాలాలకు అనుకూలం గా ఉంటుదని,నాలుగో ఏడాది నుంచి అధిక దిగుబడి..ఆదాయం వస్తుందని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఆయిల్ పామ్ సాగు పై రైతులకు ఉద్యానవన, వ్యవసాయ, సహకార శాఖా ఆద్వర్యంలో బోయినపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణ లో బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్ర వాల్ హాజరయ్యారు. ముందుగా ఆ మండలానికి చెందిన రైతులు తాము ఆయిల్ పామ్ సాగు చేసిన విధానం, పంట ఉత్పత్తి, ఆదాయం, అంతర పంటల సాగు పై తెలియజేసారు. ఆయిల్ పామ్ మొక్కలకు సబ్సిడీ పై ఇచ్చారని, అంతర పంటల సాగు, ఎరువులు, మొక్కల యాజమాన్యానికి ప్రతి ఏడాది డబ్బులు అందించారని వివరించారు. అనంతరం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. దేశం ప్రతి ఏడాది విదేశాల నుంచి నూనె దిగుమతి చేసుకుంటుందని తెలిపారు. ఆ దిగుమతుల భారం తగ్గించేందుకు, ఆయిల్ పామ్ లో స్వయం సంవృద్ది సాధించేందుకు ఆయిల్ పామ్ సాగు ను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. జిల్లా లోనే ఆయిల్ పామ్ మొక్కల నర్సరీ ఉందని, ప్రభుత్వం ఒక్క మొక్క కు రూ.193 సబ్సిడీ ఇస్తుందని, రైతులు ఒక్కో మొక్కకు కేవలం రూ. 20 చెల్లిస్తే సరిపోతుందని స్పష్టం చేశారు. డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు సబ్సిడీ పై ఇస్తుం దని వివరించారు. ఆయిల్ పామ్ సాగు చేసేందుకు ఎక్కువ మంది కూలీలు అవసరం లేదని, నిర్వహణ ఖర్చు చాలా తక్కువ అని తెలిపారు. నాలుగో ఏడాది నుంచి దిగుబడి మొదలు అవుతుందని, ప్రస్తుతం ఒక్క టన్నుకు రూ.19 వేలు ఉందని, పంట ఉత్పత్తి విక్రయించేం దుకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని, సిద్ధిపేట జిల్లాలోని నర్మెట్ట వద్ద ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఉందని వెల్లడించారు. మిగితా అన్ని పంటలతో పోలిస్తే దీని సాగుతో ఎన్నో లాబాలు ఉన్నాయని, అటవీ జంతువుల బాధ ఉండదని, ఇతర పర్యావరణ సమస్యలతో ఎలాంటి ఇబ్బంది లేదని స్పష్టం చేశారు. అంతర పంటలుగా కూరగాయలు, ఇతర పంటలు సాగు చేసుకోవచ్చని తెలిపారు. సాగు చేసేందుకు ఆసక్తి ఉన్న రైతులను ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ సందర్శన కు తీసుకు వెళ్తామని పేర్కొన్నారు. అవగాహన సదస్సు ముగిసిన వెంటనే పలువురు రైతులు ఆయిల్ పామ్ సాగు చేసేందుకు ముందుకు వచ్చారు. వారు ఎన్ని ఎకరాల్లో సాగు చేస్తామో వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆ రైతులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అభినందించారు. రైతులు మండలం లో సాగు చేసిన వారి నుంచి స్ఫూర్తి పొంది ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి శరత్ బాబు, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, తహసిల్దార్ నారాయణరెడ్డి, సర్పంచ్ నల్ల మోహన్, రైతులు పాల్గొన్నారు.

# మున్సిపల్ భగీరథ త్రాగు నీటిని ప్రతి రోజు సరఫరా చేయాలి

**బిజెపి సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్**

**మురికి కాలువలు, విద్యుత్ దీపాలు, రోడ్డు సమస్యలు, పిచ్చి మొక్కల సమస్యలు వెంటనే పరిష్కరించాలి: బిజెపి**

**ప్రజా సమస్య ల గురించి నిత్యం పోరాటంబీ బిజెపి దుమాల శ్రీకాంత్**


**సిరిసిల్ల పట్టణంలోని అన్ని వార్డులలో త్రాగునీటి సమస్య వెంటనే పరిష్కరించాలి: బిజెపి**



రాజన్న సిరిసిల్ల జిల్లా, డిసెంబర్ 24: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సిరిసిల్ల పట్టణ పురపాలక సంఘం కార్యాలయం ఎదుట మున్సిపల్ భగీ రథ త్రాగునీటి సరఫరా నిలిచిపోవడాన్ని నిరసిస్తూ ధర్నా, నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భం గా బిజెపి పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని పట్టణ ప్రజల సమస్యల పై మున్సిపల్ పాలకుల నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండిం చారు. సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ మాట్లాడుతూ,సిరిసిల్ల లో మంచినీటి సమస్య రోజు రోజుకీ తీవ్రమవు తోంది.ఇది సహజ సమస్య కాదు,ఇది పూర్తిగా పాలకుల నిర్లక్ష్యాని కి ప్రత్యక్ష నిదర్శనం.పన్నులు కట్టే ప్రజల కు కనీసం గా తాగునీరు ఇవ్వలేని మున్సిపాలిటీ కి పాలన చేసే నైతిక హక్కు లేదని, మున్సిపల్ భగీరథ త్రాగునీటి సరఫరా ను అంతరాయం లేకుండా పునరుద్ధరిం చాలి.పట్టణం లోని ప్రతి వార్డు లో పారిశుద్ధ్య కార్యక్రమా లు క్రమం తప్పకుండా, సమర్థవంతంగా నిర్వహించాలి.ఇది రాజకీయ పోరాటం కాదు.ఇది ప్రజల జీవన హక్కుల కోసం చేస్తున్న ఉద్యమం.ఇప్పటికైనా అధికారులు మేల్కొని చర్య లు తీసుకోక పోతే,భారతీయ జనతా పార్టీ ప్రజల తో కలిసి మరింత బలమైన ఉద్యమాలకు దిగుతుంది.ప్రజల సమస్య లు పరిష్కార మయ్యే వరకు బీజేపీ నిశ్శబ్దం గా కూర్చోదు... పోరాటం కొనసాగుతుంది. సిరిసిల్ల పురపాలక సంఘం కమిషనర్ ప్రత్యక్ష హామీ తో రెండు రోజుల్లో పూర్తి సమస్యలు తీర్చుతామని పక్క హామీ తో ఇట్టి ధర్నా ను విరమించడం జరిగినది. మున్సిపల్ పాలకుల కు గట్టి హెచ్చరిక ఇస్తూ,సిరిసిల్ల ప్రజల తరపున పోరాటం కొనసాగుతుందని భారతీయ జనతా పార్టీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ అన్నారు.ఈ కార్యక్రమం లో మ్యాన రాంప్రసాద్ మెరుగు శ్రీనివాస్, కొండ నరేష్, మోర శ్రీహరి, పల్లి కొండ నరసయ్య కాంభోజ శ్రీధర్, అంకారపు రాజు ,చొప్పదండి శ్రీనివాస్, మోర రవి, కొడం రవి, సూరం వినయ్, సిద్ధి దేవరాజు, ఇంజపురి మురళి కృష్ణ,గాలి శ్రీనివాస్, ఊరగొండ రాజు,కొండ ప్రతాప్,రమేష్,సుంకరి బాలకిషన్, బందారి వెంకటేశ్వర్లు,జంప రాజు, దేవరాజు, వద్నాల శేఖర్ బాబు, వెలిశాల అభిరామ్ రామారావు, కనకయ్య, కొంపెల్లి విజయ్ కుమార్, స్థానిక బిజెపి మహిళలు,వేముల వైశాలి కమటం మంజుల, మల్లీశ్వరి, లత వనిత, జిల్లా నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకులు పాల్గొన్నారు.

## వినియోగదారుల హక్కులను కాపాడాలి

**అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్.**




భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 24: జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. వినియోగదారులు రాయితీలు, ఉచిత ప్రకటనలను ఆన్లైన్లో చూసి మోసపోవద్దు అన్నారు. ఇలాంటి మోసాలను హ్యాకర్లు గుర్తించి దోచేస్తారని, పాస్వర్డ్లను సులువుగా పెట్టుకోవద్దని, ఓటీపీలను ఇతరులతో పంచుకోవద్దన్నారు. కొనుగోలు చేసిన వస్తువు తయారీ, చిరునామా, గడువు తేదీ మరియు కస్టమర్ కేర్ నెంబర్ ను సరి చూసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు రసీదు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. డిజిటల్ పేమెంట్లు, క్యూఆర్ కోడ్ మరియు మొబైల్ యాప్ ద్వారా చెల్లింపులు వినియోగదారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతులు విత్తనాలు, మందులు కొనేటప్పుడు బోగస్ కంపెనీల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మోసానికి గురైతే వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేసి తమకు జరిగిన నష్టాన్ని తిరిగి పొందవచ్చు అని తెలిపారు. వినియోగదారులు తూకాలలో మోసపోవద్దని వస్తువు కొనుగోలు లో పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వ్యాపారస్తులు ఉపయోగించే తూనికలు కొలతలు పరికరాలకు సకాలంలో ముద్ర వేయించుకొని లైసెన్స్ తీసుకోవాలని అన్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు తరచుగా రెస్టారెంట్లను తనిఖీ చేయాలని ఆదేశించారు.వినియోగదారుల హక్కులను కాపాడేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని, వినియోగదారుల యొక్క సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, పౌరసరపరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ వాలంటరీ ఆర్గనైజర్స్ జూలూరి రఘు రామాచారి, తెలంగాణ కన్స్యూమర్ సెయింట్ ఇన్ఫర్మేషన్ రైట్స్ అవేర్నెస్ ఫోరం గుగులోతు బాలు, కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ సభ్యులు మహమ్మద్ రియాజ్, ఎల్పిజి డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ సభ్యులు శివ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## నవ యువ సర్పంచికి సవాళ్లుగా మారిన ప్రధాన సమస్యలు...

**సమస్యలను అధిగమించి ఉల్లంపల్లి గ్రామాన్ని ప్రగతి పథంలో నడిపిస్తా : సర్పంచ్ అలువాల శంకర్...**

**మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా...**



హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి డిసెంబర్ 25 : హుస్నాబాద్ నియోజకవర్గంలోని చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గా అలువాల శంకర్ ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బుధవారం రోజున విలేకరులతో మాట్లాడుతూ ఉల్లంపల్లి గ్రామం సర్పంచ్ గా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు రుణపడి ఉంటానని ప్రతి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు.తనకు ఓటు వేసి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామంలో ప్రధాన సమస్య సుందరగిరి నుండి ఉల్లంపల్లి గ్రామానికి రోడ్డు సౌకర్యం లేదని ఇటు మండల కేంద్రం నుండి గాని ఇటు నియోజకవర్గ కేంద్రం నుండి గాని తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం లేదని స్థానిక మంత్రి పోన్నం ప్రభాకర్ ఆశీస్సులతో రోడ్డు సౌకర్యం కల్పించడానికి కృషి చేస్తానన్నారు.గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం పూర్తిగా శిథిలావస్థలో ఉన్నదని కొత్త గ్రామపంచాయతీ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ కొరకై, మురికి కాలువలు సిసి రోడ్లు స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేస్తారన్నారు.గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల శాతాన్ని పెంచుతానన్నారు.పదవ తరగతి వరకు కృషి చేస్తానాన్నారు. ప్రభుత్వ పథకాలు పేదవారికి అర్హులైన వారికి అందేలా చూస్తానన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీస్సులతో ప్రత్యేక నిధులు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తానని తనపై నమ్మకంతో గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయనని, ఉల్లంపల్లి గ్రామాన్ని జిల్లాలోని ఆదర్శ గ్రామంగా తీర్చిదిస్తానని తెలిపారు.



## తెలంగాణ రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరించిన మధుయాష్కి గౌడ్

ఎల్బీనగర్ డిసెంబర్ 24( వాయిస్ టుడే): తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 సంవత్సర క్యాలెండర్, డైరీ ని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులు మధుయాష్కి తో సమావేశమై తమ సమస్యలను వివరించారు. సీనియర్ సిటిజన్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి రాష్ట్రస్థాయిలో సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసేలా చూడాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మధుయాష్కి గారు ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకు వెళ్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు నర్సింగరావు, కార్యదర్శి టీవీ ఎన్ చౌదరి, కృష్ణారెడ్డి రామ్ నాథ్, సింగిరెడ్డి సుధాకర్ రెడ్డి, రంగయ్య చౌదరి, రాంప్రసాద్, ప్రతాపరెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైన ఎల్గోయి మెథడిస్ట్ చర్చ్

**మెథ డిస్ట్ చర్చ్ ఎలాగోయి సగం పెద్దలు నర్సప్ప**


ఝరాసంగం సంగారెడ్డి జిల్లా డిసెంబర్ 25 (వాయిస్ టుడే): మండల కేంద్రమైన ఎల్గోయి గ్రామంలోని చర్చి క్రిస్మస్ వేడుకల సందర్భంగా పండుగ వాతావరణంతో కళకళలాడుతోంది. యేసు క్రీస్తు జన్మదిన మహోత్సవాన్ని పురస్కరించుకుని ప్రార్థనా మందిరాన్ని ఏసుక్రీస్తు ప్రతి సంవత్సరం డిసెంబర్ 25 పండుగ చర్చి ప్రాంగణం వెలుపల నుంచి ప్రార్థనా మందిరం లోపలివరకు రంగురంగుల విద్యుత్ దీపాలతో, మెరిసే నక్షత్రాలతో, పూలతోరణాలతో చేసిన అలంకరణలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ప్రతి ఏడాదిలాగే ఈసారి కూడా క్రైస్తవ సోదరులు ప్రత్యేక శ్రద్ధతో ఏర్పాటు చేసిన క్రిస్మస్ ట్రీలు, బాణసంచా ఆకృతులు, ఆకర్షణీయ లైటింగ్ చేశారు ఈ కార్యక్రమంలో చర్చ్ ఎలాగోయి సంఘం పెద్దలు నర్సప్ప. మానెప్ప. ఐకెపి వివోఏ రాజు. నవీన్. బాలరాజు. అశోక్. వినోద్. అనిల్. సంతోష్. ఏసన్న. రాములు. రాకేష్. అశోక్. పాల్గొన్నారు.



## మందమర్రిలో నియర్ బై అథ్లెటిక్స్ టోర్నమెంట్ ప్రారంభం

మందమర్రి డిసెంబర్ 24 (వాయిస్ టుడే): మందమర్రి సింగరేణి హై స్కూల్ గ్రౌండ్‌లో నియర్ బై అథ్లెటిక్స్ టోర్నమెంట్‌ను బుధవారం మందమర్రి ఏరియా వి పి ఎస్ అండ్ జి ఏ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌కు సింగరేణి పరిసర ప్రాంతాల నుంచి పలువురు క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శంకర్ ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ హాజరై తమ సందేశాలను అందించి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. క్రీడాకారుల పరిచయ కార్యక్రమం అనంతరం జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సింగరేణి పేరును కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో నిలబెట్టేలా క్రీడాకారులు కృషి చేయాలని సూచించారు. ప్రతి క్రీడాకారునిలో శ్రమ, పట్టుదల ఉన్నాయని, వాటిని మరింత మెరుగుపరిస్తే విజయం ప్రతి ఒక్కరినీ వరిస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మందమర్రి విపిఎస్ అండ్ జిఏ హానరబుల్ సెక్రటరీ కార్తీక్, స్పోర్ట్స్ సూపర్వైజర్ అశోక్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివకృష్ణ,, జనరల్ కెప్టెన్ శ్రీనివాస్ పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు



## కమనీయ వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ మహోత్సవం

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) డిసెంబర్ 24: హరిహర సుతన్ ఆనంద్ చిత్తాన్ అయ్యప్పన్ అయ్యప్ప స్వామియే శరణమయ్యప్ప అంటూ వందల మంది అయ్యప్ప స్వాములు శరణు ఘోషతో సోను గ్రామంలో మార్మోగింది సోను గ్రామం కన్నా స్వామి భువనగిరి నవీన్ ఇంటి వద్ద మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు పవన్ శర్మ పురోహితుల ఆధ్వర్యంలో విగ్నేశ్వరుడు సుబ్రహ్మణ్య స్వామి అయ్యప్ప స్వామి పంచామృత అభిషేకం నిర్వహించి వివిధ రకాల పుష్పాభిషేకం నిర్వహించి ఏర్పాటుచేసిన మంటపాడులో విగ్రహాలు ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు స్వాములు భక్తులు ఆలపించిన భక్తి గీతాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి గురు స్వాములు రాము నరసయ్య స్వామి సతీష్ శేఖర్ స్వామి అధిక సంఖ్యలో అయ్యప్ప స్వాములు కాలనీలోని మహిళా కాలనీవాసులు పాల్గొన్నారు



## ప్రజా సమస్యలపై అంకిత భావంతో త్రాగునీటి సమస్య పరిష్కరించిన ఎన్నికల్లో ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న కాంగ్రెస్

ఝరాసంగం సంగారెడ్డి జిల్లా డిసెంబర్ 24: ఝరాసంగం మండలం కేంద్రమైన తుమ్మన్‌పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి శంకర్ పారమ్మ గారు ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. గ్రామస్తులు ఎన్నికల ప్రచారం సమయంలో త్రాగునీటి సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లగా, ఓటమి వచ్చినా కూడా ఇచ్చిన హామీని తప్పకుండా నిలబెట్టి, సమస్య పరిష్కారానికి ముందుకొచ్చారు. బుధవారం గ్రామంలో బోరు వేయించి త్రాగునీటి సమస్యను పరిష్కరించడం ద్వారా తన మంచి మనసును చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ఎంపిపి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హన్మంత్ రావు పాటిల్, మాజీ ఎమ్‌పి టి సి శంకర్ ముదిరాజ్, తుమ్మన్‌పల్లి కాంగ్రెస్ గ్రామకమిటీ అధ్యక్షులు తిరుపతి నావాజ్ రెడ్డి, కప్పడ్ మాజీ సర్పంచ్ నందప్ప, కొల్లూర్ సంగమేశ్వర్ టెంపుల్ డైరెక్టర్ నావాజ్ రెడ్డి, మస్తాన్, బోజిరెడ్డి, రోషన్, మోసిన్, గంట నర్సింహా రెడ్డి, మతీన్, ఎంపల్లి రాజు, రవీందర్ రెడ్డి, ఎల్. రెడ్డీ, మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా కొనసాగిన టీఎస్ యుటిఎఫ్ పెద్దపల్లి జిల్లా కమిటీ విస్తృత సమావేశం




సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా డిసెంబర్–24 వాయిస్ టుడే: సుల్తానాబాద్ వివేకానంద కాలేజీ లో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టీఎస్ యుటిఎఫ్ పెద్దపల్లి జిల్లా విస్తృత కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో జిల్లా ఇంచార్జ్ రాష్ట్ర కార్యదర్శి గోల్కొండ శ్రీధర్, పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రీ ప్రైమరి ని ప్రతి పాఠశాలో ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం జిల్లా పరిశీలకులు రాజవేణు మాట్లాడుతూ ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశం లో అధ్యక్షులు కే.కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి కే. లక్ష్మణ్,కోశాధికారి గట్టు శ్రీనివాస్,కార్యదర్శి తిరుపతి,మండల ప్రధాన కార్యదర్శి ఎండి షకీల్,మండల ప్రధాన కార్యదర్శి జే. శ్రీవిష్ణు ,బాధ్యులు టి. ప్రణయ్, వెంకటేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు..

## రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్‌లో ఐపిఎస్ విద్యార్థుల సత్తా

**విద్యార్థుల అభినందించిన చైర్మన్ సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ**




సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా డిసెంబర్ 24 వాయిస్ టుడే: రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీల్లో ఇండియన్ పబ్లిక్ పాఠశాల (ఐపిఎస్) విద్యార్థులు ప్రతిభ కనబరిచి పాఠశాల ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో నిలబెట్టారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర ఆధ్వర్యంలో ఈనెల 22 నుండి 24 తేదీలలో రంగారెడ్డి జిల్లాలో నిర్వహించిన 14 సంవత్సరాల బాలబాలికల రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీల్లో ఐపిఎస్ విద్యార్థులు ఎనిమిదవ తరగతి చదువుతున్న ఎం. సంప్రీత్, ఏడవ తరగతి చదువుతున్న ఈ. వర్షిత ఉత్తమ ఆటతీరుతో బ్రాంజ్ మెడల్స్‌ను కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థులను అభినందించి, భవిష్యత్తులో జాతీయ స్థాయిలో మరింత మెరుగైన ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు. క్రీడల్లోనూ విద్యార్థులు రాణించడం పాఠశాలకు గర్వకారణమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ,శివ,సతీష్, మమత,విద్యార్థులు పాల్గొన్నారు.



## క్రీస్తు త్యాగం-జీవితం మానవాళి కి ఆదర్శం - భారాస నాయకులు ఖాసీం బాబు

ముదిగొండ మండలం డిసెంబర్ 24 వాయిస్ టుడే : బుధవారం రాత్రి ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలోని పలు చర్చిలలో "సెమీ క్రిస్మస్" వేడుకల్లో ప్రముఖ సంఘ సామాజిక సేవకులు భారాస నాయకుడు ఎండి ఖాసీం బాబు ముఖ్య అతిధిగా హాజరై పలు చర్చీలలో కేక్ అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ యేసుక్రీస్తు మానవాళి పట్ల చూపించిన కరుణ, జాలి, దయ, ప్రేమ, ప్రతి ఒక్కరిలో ఉండాలని, జనులను సన్మార్గములో పెట్టుటకై వారు ఇచ్చిన సందేశం, చేసిన త్యాగం మనందరికీ ఆదర్శం కావాలని అన్నారు.హింస, పాపం విడనాడి, ప్రతి వ్యక్తి, ఆధ్యాత్మికముగా దైవ మార్గంలో నడవాలని, ప్రతివారు మరణానంతర నేత్రదానానికి అంగీకారం తెల్పి, కార్నియా లోపగ్రస్త అంధులకు చూపు నొసంగుటకు ముందుకు రావాలని, త్యాగం దాన గుణాలే, మనిషిని దైవ సన్నిధికి చేర్చుతాయని, వివరించారు. అనంతరము "సెమీ క్రిస్మస్ వేడుక కేక్" కటింగ్ నిర్వహించినారు అనంతరం పాస్టర్లు మాట్లాడుతూ "కడు పేదలను ఆదరించు వారు ధన్యులు" గా నిలుస్తారనీ, వారికి భగవంతుని కృప ఎప్పటికీ ఉంటుందని తమ సందేశంలో పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి 5వ వార్డు మెంబర్ కన్నోజు ఉపేంద్రా చారీ, పాస్టర్లు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.









# గౌరవెల్లి ప్రాజెక్టుతో హుస్నాబాద్ సస్యశ్యామలం

**పాల ఉత్పత్తి పశు సంపదలో హుస్నాబాద్ ఉన్నత స్థానంలో నిలవాలి...**

**నియోజకవర్గ అభివృద్ధిపై మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులతో సమీక్ష...**

హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి డిసెంబర్ 25: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో నియోజకవర్గంలోని ఏడు మండలాలకు సంబంధించిన విద్యా,వైద్య వ్యవసాయ, విద్యుత్ అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో విద్యుత్ సంబంధిత సమస్యలు,యాసంగి పంటల విధానం , యూరియా సమస్యలు రాకుండా తీసుకోవాల్సిన చర్యలు పాఠశాల మౌలిక వసతులు , మండలాల్లో మెడికల్ క్యాంపులు గ్రామాల్లో ఆరోగ్య పరీక్షలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గంలో విద్య, వైద్యం ,వ్యవసాయం , మౌలిక సదుపాయాలు, రోడ్లు, విద్యుత్ ,ఇరిగేషన్ పై అన్ని శాఖల అధికారులతో మండల స్థాయి నుండి క్షేత్ర స్థాయి వరకు రెండు రోజులు సమీక్షా సమావేశం ఏర్పాటు చేశామన్నారు.వారి దగ్గర నుండి క్షేత్ర స్థాయిలో సమస్యలు తెలుసుకోవడం జరిగిందని,సమస్యల పరిష్కారానికి ఉన్నతాధికారులతో మాట్లాడడం జరిగిందన్నారు.

పారదర్శకంగా గ్రామీణ ప్రాంతాల వరకు ఈ సేవలు అందించాలని చెప్పడం జరిగిందని,ప్రైమరి హెల్త్ సెంటర్లు ,సబ్ సెంటర్లు బాగా పని చేయాలి..స్టాఫ్ కొరత పై విద్యాశాఖాధికారులతో మాట్లాదారు.వ్యవసాయానికి సంబంధించి 43 రైతు వేదికలు మండల వ్యవసాయ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశామని,ఇరిగేషన్ ట్యాంక్ లో చేపల వేయడం ,సాగే నీరు తదితర అంశాలపై చర్చించారు. ఎంఈవో ల ద్వారా పాఠశాలకు మౌలిక సదుపాయాలు, విద్యుత్ సరఫరాకి సంబంధించిన సమస్యలు వేలాడుతున్న కేబుల్స్ తదితర వాటిపై,మండలాల వారిగా ఎమ్మార్వో , ఎంఈవో, ఎంపిడివో , ఏంఏవో లతో అధికారులు సమన్వయం చేసుకుని సమస్యలపై నివేదిక ఇస్తారన్నారు.మిషన్ భగీరథ తాగునీరు ,రోడ్లు ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.10 సంవత్సరాల్లో గత ప్రభుత్వం నియోజకవర్గంలో 250 డబుల్ బెడ్ రూం ఇళ్లు కూడా కట్టలేదని,ఈ సంవత్సరం మేము ఇందిరమ్మ ఇళ్లు నియోజకవర్గంలో 3500 మంజూరు చేశామని, మంజూరు అయిన వారు జాప్యం చేయకుండా ఇల్లు త్వరగా కట్టుకోవాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రేడ్డి, వైస్ చైర్మన్ బంక చందు మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు శివయ్య, నియోజకవర్గ తహసీల్దార్లు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన సర్పంచు, వార్డు సభ్యులకు సన్మానం

తొర్రూర్, డిసెంబర్ 24 వాయిస్ టుడే : సిపిఐ తొర్రూరు మండలం కమిటీ ఆధ్వర్యంలో అమ్మాపురం గ్రామ సర్పంచ్ గా ఎన్నికై ఈరోజు పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న శ్రీమతి ముద్ద సునీత వీరారెడ్డి గారిని మరియు సిపిఐ వార్డు సభ్యులు దొనక యాకయ్య, శ్రీమతి కోటగిరి చైతన్య, శ్రీమతి గణపురం సునీతలను సన్మానించిన సిపిఐ మండల సమితి, ఈ సందర్భంగా మండల కార్యదర్శి కామ్రేడ్ బందు మహేందర్ మాట్లాడుతూ అమ్మపురం గ్రామం కమ్యూనిస్టుల కంచుకోటగా ఉన్నటువంటి భారత కమ్యూనిస్టు పార్టీ గ్రామ అభివృద్ధి దృశ్య గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కి మద్దతిచ్చి భారత కమ్యూనిస్టు పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిని, వార్డు సభ్యులను అధిక మెజార్టీతో గెలిపించుకొని పాలకవర్గంలో కీలక పాత్ర పోషించింది అన్నారు రానున్న రోజుల్లో గ్రామ అభివృద్ధికి ప్రధాన లక్ష్యంగా పార్టీలకతీతంగా ఎందుకెళ్లాలని సిపిఐ వార్డు సభ్యులు తమ బాధ్యతగా గ్రామ అభివృద్ధికి తోడ్పడుతామని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు నివ్వకుండా అభివృద్ధి ధ్యేయంగా అమ్మాపురం గ్రామానికి ముందుకు తీసుకెళ్తామని అన్నారు నూతన సర్పంచ్ గా ఎన్నికైన వారి ప్రమాణ స్వీకారానికి హాజరై సర్పంచ్ , %ఊ% వార్డ్ మెంబర్లను సన్మానించి సర్పంచ్ ఎలక్షన్స్ లో పార్టీ కోసం అహర్నిశలు కష్ట పడ్డ ప్రతి కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలోవ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఘనపురం లక్ష్మణ, అమ్మపురం గ్రామం మాజీ సర్పంచ్ మామిళ్లపల్ల రమేష్, రైతు సంఘం నాయకులు కోటగిరి ఏకాంతం, పార్టీ సీనియర్ నాయకులు రామస్వామి, పబ్బోజు ఏ కాంత చారి తదితరులు పాల్గొన్నారు.




## సిద్ధార్థ హైస్కూల్లో ఘనంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు

తొర్రూరు, డిసెంబర్ 24 వాయిస్ టుడే : స్థానిక సిద్ధార్థ హై స్కూల్లో బుధవారం ప్రీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శాంతాక్లాజ్ వేష ధారణ లో పిల్లలు ఆకట్టుకున్నారు. కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. కరస్పాండెంట్ ముత్తినేని జయ ప్రకాష్ మాట్లాడుతూ....యుగకర్త ఏసుక్రీస్తు జన్మదినం ప్రపంచానికి పండుగరోజు అని వివరించారు. ప్రేమ మార్గంలో ఎవరి మనసునైనా జయించవచ్చునని తన జీవితం ద్వారా ఏసుక్రీస్తు నిరూపించారని చెప్పారు. సర్వ మానవాళికి మేలు కలగాలని ఏసుప్రభువును ప్రార్థిద్దామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు.

## పండుగలను అధికారికంగా నిర్వహించిన బీఆర్ఎస్ ప్రభుత్వం

**బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు..**

**నగర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన దాస్యం**



హనుమకొండ, వాయిస్ టుడే: బీఆర్ఎస్ హయాంలో అన్ని మతాలకు,అన్ని కులాలకు,అన్ని పండుగలను గౌరవంగా,ఘనంగా ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించడం జరిగిందని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను బుధవారం బాలసముద్రంలోని కార్యాలయంలో నిర్వహించారు. ఈ వేడుకలకు దాస్యం వినయ్ భాస్కర్ కుటుంబసమేతంగా హాజరై కేక్ కటింగ్‌లో పాల్గొనగా పాస్టర్ రెవరెండ్ కే.మహేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ఓరుగల్లు ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవులందరికీ కానుకలు అందించిన ఘనత బీఆర్ఎస్,కేసీఆర్ కే దక్కుతుందని తెలిపారు. ఏసు క్రీస్తు బోధనలు,వారి జీవన విధానం అందరికీ ఆదర్శమని.. విలువలతో కూడిన జీవితాన్ని గడిపేందుకు దోహదపడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి,కార్పొరేటర్లు సోదా కిరణ్,చెన్నం మధు,సంకు నర్సింగ రావు,నాయకులు పులి రజినీకాంత్,నార్లగిరి రమేష్,బోడ దశరథం,మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్,గబ్బెట శ్రీనివాస్,నయీమొద్దీన్,కంజర్ల మనోజ్,బైరపాక ప్రశాంత్,సౌరం రఘు,రాజశేఖర్,హరినాథ్,బరిగెల వినయ్,మాచర్ల ప్రభాకర్,శ్రీకాంత్ చారి,గండ్రకోట రాకేష్ యాదవ్,సృజన్,రామ్మూర్తి,జానకీ రాములు,తదితరులు పాల్గొన్నారు.

**అజ్మీర్ దర్గాకు గిలాఫ్ సమర్పణ..**

రాజస్థాన్‌లోని అజ్మీర్ దర్గా షరీఫ్ 814వ ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్,మాజీ శాసనసభ్యులు,బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ బుధవారం మైనార్టీ నాయకులతో కలిసి గిలాఫ్ సమర్పించారు. బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలకు,అన్ని మతాలకు సమ ప్రాధాన్యం ఇవ్వడం జరిగిందని అన్నారు. మైనార్టీల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం,కేసీఆర్ కృషి చేశారని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సోదా కిరణ్, మైనార్టీ నాయకులు నయీమొద్దీన్, షఫీ, ఖలీల్, అఫ్జల్, హుస్సేన్, బుబేర్, మహమూద్, తస్లీమ్, ముర్తజా, రహమాన్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన బూరుగుపల్లి సర్పంచ్

**పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బండి సంజయ్ కుమార్**

బోయినపల్లి (వాయిస్ టుడే ప్రతినిధి ) డిసెంబర్ 24 : బోయిన్పల్లి మండలం బూరుగుపల్లి గ్రామ నూతన సర్పంచ్ పెంచల సౌమ్య కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరగా బండి సంజయ్ కుమార్ బిజెపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు గ్రామా అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ,మండల అధ్యక్షులు ఎడపల్లి పరుశురామ్, స్థంబంపల్లి గ్రామ సర్పంచ్ బొంగాని అశోక్ గౌడ్, మాజి మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు క్యాతం తిరుపతిరెడ్డి ,జువ్వెత్తుల శ్రీనివాస్ రెడ్డి, అన్నెమళ్ల మోహన్ బాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గెలిచారు.. గెలుపు హామీని నిలబెట్టారు!

## కోతుల బెడదకు చెక్
## హామీ అమలు చేస్తున్న సర్పంచ్ భవాని శివప్రసాద్



చిగురుమామిడి, డిసెంబర్ 24 (వాయిస్ టుడే): గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన వెంటనే కార్యరూపంలోకి తీసుకువస్తూ చిగురుమామిడి సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్ ప్రజల మన్ననలు పొందుతున్నారు. రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో "కోతుల సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తా" అని ప్రజలకు మాటిచ్చిన సర్పంచ్, అదే హామీ మేరకు చర్యలు ప్రారంభించారు.

గురువారం ఒక్కరోజులోనే మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల పరిసరాలు, చిగురుమామిడి బస్టాండ్ ప్రాంతాల్లో సుమారు 150 కోతులను సర్పంచ్ తన సొంత ఖర్చులతో పట్టించటం విశేషం. బాధ్యతలు చేపట్టిన నాటి నుంచే గ్రామంలో ప్రజలను తీవ్రంగా వేధిస్తున్న కోతుల బెడదను ప్రధాన సమస్యగా గుర్తించిన సర్పంచ్, దీనికి పరిష్కారం చూపేందుకు కంకణం కట్టుకున్నారు.

గత కొన్ని సంవత్సరాలుగా కోతుల వల్ల ప్రజలు, విద్యార్థులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రానికి రోజూ మండలంలోని 17 గ్రామాల నుంచి ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు రాకపోకలు సాగిస్తుండగా, రోడ్లపై సంచరిస్తున్న కోతులు దాడులకు పాల్పడుతూ భయాందోళనకు గురిచేస్తున్న పరిస్థితి నెలకొంది. ఈ సందర్భంగా సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్ మాట్లాడుతూ.. "గ్రామ ప్రజల సహకారంతో చిగురుమామిడి మండల కేంద్రాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తాం. కోతుల బెడద పూర్తిగా లేకుండా వారం రోజులపాటు ప్రత్యేక చర్యలు కొనసాగిస్తాం" అని తెలిపారు. పట్టుకున్న కోతులను గోదావరిఖని బసంత్‌నగర్ అడవుల్లో వదిలివేయడానికి చర్యలు తీసుకున్నట్లు సర్పంచ్ వెల్లడించారు. ప్రజా సమస్యపై తక్షణమే స్పందించి పరిష్కారం చూపినందుకు మండల ప్రజలు సర్పంచ్‌కు అభినందనలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కాశబోయిన విజయలక్ష్మి రాజు, మాజీ సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్, వార్డు సభ్యులు చెరుకు సమ్మయ్య, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ ముద్రకోల రాజయ్య, బీఆర్ఎస్ జిల్లా నాయకులు బెజ్జంకి రాంబాబు, చెరుకు సంజీవ్, రాజు, పెనుకుల శ్రీనివాస్, చెరుకు రాజనర్సు, కాశవేణి శ్రీనివాస్, బూరుగు రాజయ్య, సురేష్, తాళ్లపల్లి అరవింద్, ఉల్లెంగుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు మంత్రికి అధికారిక ఆహ్వానం

చిగురుమామిడి, డిసెంబర్ 24 (వాయిస్ టుడే): ముక్కోటి ఏకాదశి మహాపర్వదినాన్ని పురస్కరించుకుని సుందరగిరి శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో నిర్వహించనున్న ఉత్సవాలకు రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు దేవస్థాన ప్రతినిధులు అధికారికంగా ఆహ్వానం అందజేశారు. సుందరగిరి శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థాన చైర్మన్ చొల్లేటి శంకరయ్య, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, ఆలయ ధర్మకర్తలు పూల లచ్చిరెడ్డి, శేషం నరసింహాచార్యులు, జీల సంపత్, ఎనగందుల లక్ష్మణ్, దుబాల శ్రీనివాస్‌లు హుస్నాబాద్‌లోని మంత్రిగారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ, ముక్కోటి ఏకాదశి వంటి మహత్తర ఆధ్యాత్మిక పర్వదినాలు ప్రజల్లో భక్తి, శ్రద్ధతో పాటు సామాజిక ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. సుందరగిరి శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో నిర్వహించనున్న ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు సంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తంగా, భక్తుల మనోభావాలను గౌరవిస్తూ ఘనంగా నిర్వహించాలని దేవస్థాన అధికారులకు సూచించారు. ఆలయ ఆచారాలు, పూజా విధానాలు, ఉత్సవ కార్యక్రమాలు పురాతన సంప్రదాయాలకు అనుగుణంగా కొనసాగాలని, అలాగే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దర్శన సౌకర్యాలు, శాంతి భద్రతలు, తాగునీరు, వైద్య సేవలు వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి ఆదేశించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో సంబంధిత శాఖల సమన్వయంతో అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా పూర్తి చేయాలని సూచించారు. అంతకుముందు దేవస్థాన చైర్మన్ చొల్లేటి శంకరయ్య సుందరగిరి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొల్లి శ్రీనివాస్, చిట్టంపల్లి శ్రీనివాస్, తాళ్ళపెల్లి తిరుపతి గౌడ్, పైడిపెల్లి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, వైభవోపేతంగా నిర్వహించేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## గంజి వాగు వద్ద తప్పిన ప్రమాదం



బోయినపల్లి (వాయిస్ టుడే ప్రతినిధి) డిసెంబర్ 24 : మండలంలోని స్తంభంపల్లి గంజి వాగు వద్ద తృటిలో తప్పిన పెను ప్రమాదం కొమురవెల్లి దర్శనం చేసుకొని వేములవాడ మీదుగా సొంత గ్రామానికి వస్తుండగా తప్పిన ప్రమాదం. గంగాధర మండలం తిరుమలపురం గ్రామానికి చెందిన ప్రయాణికులుగా గుర్తించడం జరిగింది. ఎన్నిసార్లు ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యే విన్నవించిన పలుమార్లు ఉద్యమించినప్పటికీ ప్రభుత్వంలో ఎలాంటి స్పందన లేకపోవడం బాధాకరమని టిఆర్ఎస్ నాయకులు అక్కెనపెల్లి కరుణాకర్ అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గంజి వాగు హై లెవెల్ వంతెన ను త్వర తగతిన పూర్తి చేయాలని కోరారు

# ఆయిల్ పామ్ అన్ని కాలాలకు అనుకూలం

### మెరుగైన దిగుబడి..
### అధిక ఆదాయం: ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్..

### బోయినపల్లిలో ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కార్యక్రమం..




బోయినపల్లి ( వాయిస్ టుడే ప్రతినిధి) డిసెంబర్ 24: ఆయిల్ పామ్ సాగు అన్ని కాలాలకు అనుకూలంగా ఉంటుదని, నాలుగో ఏడాది నుంచి అధిక దిగుబడి.. ఆదాయం వస్తుందని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఆయిల్ పామ్ సాగు పై రైతులకు ఉద్యానవన, వ్యవసాయ, సహకార శాఖా ఆద్వర్యంలో బోయినపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ముందుగా ఆ మండలానికి చెందిన రైతులు తాము ఆయిల్ పామ్ సాగు చేసిన విధానం, పంట ఉత్పత్తి, ఆదాయం, అంతర పంటల సాగు పై తెలియజేసారు. ఆయిల్ పామ్ మొక్కలకు సబ్సిడీ పై ఇచ్చారని, అంతర పంటల సాగు, ఎరువులు, మొక్కల యాజమాన్యానికి ప్రతి ఏడాది డబ్బులు అందించారని వివరించారు. అనంతరం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. దేశం ప్రతి ఏడాది విదేశాల నుంచి నూనె దిగుమతి చేసుకుంటుందని తెలిపారు. ఆ దిగుమతుల భారం తగ్గించేందుకు, ఆయిల్ పామ్ లో స్వయం సంవృద్ధి సాధించేందుకు ఆయిల్ పామ్ సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. జిల్లాలో లోనే ఆయిల్ పామ్ మొక్కల నర్సరీ ఉందని, ప్రభుత్వం ఒక్క మొక్కకు రూ.193 సబ్సిడీ ఇస్తుందని, రైతులు ఒక్కో మొక్కకు కేవలం రూ. 20 చెల్లిస్తే సరిపోతుందని స్పష్టం చేశారు. డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు సబ్సిడీ పై ఇస్తుందని వివరించారు.ఆయిల్ పామ్ సాగు చేసేందుకు ఎక్కువ మంది కూలీలు అవసరం లేదని, నిర్వహణ ఖర్చు చాలా తక్కువ అని తెలిపారు. నాలుగో ఏడాది నుంచి దిగుబడి మొదలు అవుతుందని, ప్రస్తుతం ఒక్క టన్నుకు రూ.19 వేలు ఉందని, పంట ఉత్పత్తి విక్రయించేందుకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని, సిద్ధిపేట జిల్లాలోని నర్మెట్ట వద్ద ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఉందని వెల్లడించారు. మిగితా అన్ని పంటలతో పోలిస్తే దీని సాగుతో ఎన్నో లాబాలు ఉన్నాయని, అటవీ జంతువుల బాధ ఉండదని, ఇతర పర్యావరణ సమస్యలతో ఎలాంటి ఇబ్బంది లేదని స్పష్టం చేశారు. అంతర పంటలుగా కూరగాయలు, ఇతర పంటలు సాగు చేసుకోవచ్చని తెలిపారు. సాగు చేసేందుకు ఆసక్తి ఉన్న రైతులను ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ సందర్శనకు తీసుకువెళ్తామని పేర్కొన్నారు .

## చిగురుమామిడిలో పోలీసులపై దాడి

### హెూంగార్డ్‌కు గాయాలు.. ప్రభుత్వ ట్యాబ్ ధ్వంసం



చిగురుమామిడి, డిసెంబర్ 24 (వాయిస్ టుడే): చిగురుమామిడి మండల కేంద్రంలో మంగళవారం రాత్రి పోలీసులపై దాడి ఘటన కలకలం రేపింది. బ్లూ కోల్ట్స్ విధుల్లో ఉన్న పోలీస్ కానిస్టేబుల్ విజేందర్, హెూంగార్డ్ రఘురామరాజు డయల్%-%100 కాల్‌కు స్పందించి వివాదాన్ని పరిష్కరించిన అనంతరం తిరిగి వెళ్తున్న క్రమంలో బస్టాండ్ సమీపంలో దంపతుల మధ్య జరుగుతున్న గొడవను గమనించారు. పరిస్థితిని అదుపులోకి తీసుకొనేందుకు, ఘటన వివరాలను నమోదు చేయాలనే ఉద్దేశంతో హెూంగార్డ్ రఘురామరాజు ప్రభుత్వ ట్యాబ్ ద్వారా వీడియో చిత్రీకరించేందుకు ప్రయత్నించారు. అయితే దీనికి ఆగ్రహం చెందిన భర్త సందెబోయిన సతీశ్ అకస్మాత్తుగా కర్రతో హెూంగార్డ్‌పై దాడి చేశాడు. ఈ దాడిలో హెూంగార్డ్‌కు తలకు తీవ్ర గాయాలు కావడంతో ఆయన అక్కడికక్కడే కుప్పకూలారు. దాడి సమయంలో ప్రభుత్వానికి చెందిన ట్యాబ్ పూర్తిగా ధ్వంసమైంది. ఘటన సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే స్పందించి పరిస్థితిని అదుపులోకి తీసుకుని బాధితుడిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిపై చట్టపరమైన చర్యలు చేపట్టుతూ దర్యాప్తు కొనసాగిస్తున్నారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసు సిబ్బందిపై దాడులు సహించబోమని, ఇలాంటి ఘటనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు హెచ్చరించారు.



## మార్కెట్ కమిటీ 4వ సాధారణ సమావేశం

### చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్.

బోయినపల్లి, (వాయిస్ టుడే ప్రతినిధి ) డిసెంబర్ 24 : మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం నాల్గవ సాధారణ సమావేశం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించరు. పాలకవర్గం పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, బోయినపల్లి సర్పంచ్ నల్ల మోహన్ , డైరెక్టర్ లు మెరుపుల మహేష్, గుడి శేఖర్ రెడ్డి, నిరటి ప్రదీప్, బాలాగోని వెంకటేష్, అద్దంకి రమేష్, రోమల అజయ్, మార్కెట్ కార్యదర్శి పి రమణ, మరియు తదితరులు పాల్గొన్నారు.



## మూగజీవాలకు నట్టల నివారణ మందుల పంపిణీ సద్విని చేసుకోవాలి : సర్పంచ్ నల్లమోహన్

బోయినపల్లి (వాయిస్ టుడే ప్రతినిధి) డిసెంబర్ 24 : మూగజీవాలకు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న నట్టల నివారణ మందులను వేయించి సద్వినియోగం చేసుకోవాలని బోయినపల్లి సర్పంచ్ నల్లమోహన్ అన్నారు. బుధవారం బోయినిపల్లి గ్రామం లో 4662 గొర్రెలు మరియు మేకల కు ఉచితంగా నట్టల నివారణ మందు పంపిణి చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నల్లమోహన్ , పశు వైద్యాధికారి సతీష్ లు మాట్లాడుతూ.. నట్టల మందు తాగించడం వలన గొర్రెలు మరియు మేకలు ఆరోగ్యం గా ఉంటాయి అని, ప్రభుత్వం ఉచితంగా పంపిణి చేస్తున్న నట్టల మందుని రైతులు సద్వినియోగం చేసుకోవాలనీ కోరారు. ఈ కార్యక్రమం లో ఏ ఏం సి చైర్మన్ ఎల్లేష్ యాదవ్ , ఉప సర్పంచ్ మెరుపుల చందన.లైవ్ స్టాక్ అసిస్టెంట్ రజిత మరియు తదితరు రైతులు పాల్గొన్నారు.



## పారిశుద్యానికి ప్రాధాన్యత : సర్పంచ్ నల్లమోహన్

బోయినపల్లి (వాయిస్ టుడే ప్రతినిధి) డిసెంబర్ 24: గ్రామంలో పారిశుధ్యనికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు సర్పంచ్ నల్లమోహన్ తెలిపారు. గ్రామంలో బుధవారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బంది చేస్తున్న పారిశుధ్య పనులను ప్రత్యక్షంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తానన్నారు. పారిశుద్ధ సమస్యలు ఏవున్న తన దృష్టికి తీసుకురావాలని వెంటనే పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాననీ పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు.